http://www.agnidharanews.com

# అగ్నిధార

బుధవారం 22 జనవరి 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828


## గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 20 మంది మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కున్నట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్
- డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి

## వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు




- కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి
- ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్
- ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది
- కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం



## మహాకుంభ్‌కు మోదీ..

- మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి
- ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం.
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న
- ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు.

# పెట్టుబడుల వేట

- దావోస్ పర్యటనలో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం
- యూనిలీవర్ వంటి గ్లోబల్ ఎఫ్‌ఎంసీజీ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు.
- వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత
- కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకారం
- ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలు




**దావోస్**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) 2025 వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ FMCG దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు - మిగతా3లో



- ఇకనైనా పెండింగ్ బిల్లులు చెల్లించండి
- కలిసికట్టుగా పనిచేద్దాం అభివృద్ధి చేసుకుందాం
- కొట్లాడుకునే జమానా పోయింది
- గతంలో నన్ను ఏ కార్యక్రమానికి పిలవలేదు
- బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫంక్షన్ హాలు ప్రారంభోత్సవంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

**బెజ్జంకి**

రాష్ట్రంలో మాజీ సర్పంచులంతా పెండింగ్ బిల్లులు రాక అల్లాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం వారి ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే ఆ బిల్లులను చెల్లించి వేలాది మంది సర్పంచులను ఆదుకోవాలని కోరారు. జెండాలను, ఎజెండాలను, బేషజాలను పక్కనపెట్టి అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని - మిగతా3లో



## టర్కీ అగ్నిప్రమాదం

- 66కు పెరిగిన మృతుల సంఖ్య
- క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది
- ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా



## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు

- గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై ఆయా రాష్ట్రాలు దృష్టి సారించాలి
- దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరం
- 2040 నాటికి డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుంది

**హైదరాబాద్**

విద్యుదుత్పత్తిలో బొగ్గు వినియోగం దాదాపుగా తగ్గినా, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం వల్ల బొగ్గు రంగం రాబోయే కొన్నేళ్లలో ఐదు లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై రాష్ట్రాలు - మిగతా3లో

# కాళేశ్వరం టెన్షన్



- కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు కనిపిస్తోంది
- రేపో మాపో కమిషన్ వీరికి నోటీసులు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది
- వారికి వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాధారాలను సిద్ధం చేసింది

**హైదరాబాద్**

బీఆర్ఎస్ కీలక నేతలకు కష్టాలు రెట్టింపు అయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు కనిపిస్తోంది. రేపో మాపో కమిషన్ వీరికి నోటీసులు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. వారికి వ్యతిరేకంగా బలమైన సాక్షాధారాలను సిద్ధం చేసింది. ఇప్పటివరకే సేకరించిన ఆధారాలతో మాజీలను విచారించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారంకేవలం పైసలు కోసం నిబంధనలకు తిలోధకాలు ఇచ్చినట్లు అంచనాకు వచ్చింది. ముఖ్యంగా రూల్స్ బ్రేక్ చేసి మరీ, అప్పట్లో అధికారులు ఆనాటి ప్రభుత్వ పెద్దలకు అన్నివిధాలుగా సహకరించినట్లు గుర్తించింది. ఈ ప్రాజెక్టుపై కాగ్ లేవనెత్తిన అంశాలు, విజిలెన్స్ రిపోర్టు, అఫిడవిట్లు వంటి నివేదికలను జ్యుడీషియల్ కమిషన్ పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం.ఇప్పటివరకు బ్యారేజీలు, పంప్ హౌస్‌ల నిర్మాణం, సివిల్ వర్క్స్ వరకు పరిమితమైన అవినీతి,చివరకు విదేశాల నుంచి తెచ్చిన మోటార్ల కొనుగోలులో భారీగా - మిగతా3లో

# ఎయిర్ అంబులెన్స్, కార్... రెడీ

**ముంబై :** ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఆటో రంగ కంపెనీలు అనేక కార్లు, స్కూటర్లు, సోలార్ ఈవీలను విడుదల చేశాయి. ఇంకా మరిన్ని కార్లను ప్రవేశపెట్టనున్నాయి. కానీ వీటన్నింటి మధ్య ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ సరళా ఏవియేషన్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ ప్రోటోటైప్ జీరో ఎయిర్ టాక్సీని ప్రవేశపెట్టింది. దీనిపై అభిమానుల్లో చాలా చర్చ జరుగుతోంది. ఈ టాక్సీ ప్రత్యేకత ఏమిటో ఈ కథనంలో చూద్దాం.చెందిన సరళ ఏవియేషన్ కంపెనీ ఎయిర్ టాక్సీ ని ఆవిష్కరించింది. ఈ టాక్సీ గంటకు 250 కి.మీ వేగంతో ప్రయాణించగలదు. ఇది తక్కువ దూర ప్రయాణాలకు మాత్రమే అని కంపెనీ తెలిపింది. ఇది 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. గరిష్టంగా 680 కిలోల భారాన్ని మోయగలదు.సరళా ఏవియేషన్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అడ్రియన్ ష్మిత్ మాట్లాడుతూ.. జీరో అనేది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు. భారతదేశంలో పట్టణ చలనశీలతను పునర్నిర్వచించాలనే మా దార్శనికతను ఇది ప్రతిబింబిస్తుంది. దీని కారణంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లోని ప్రజలు తక్కువ దూరం ప్రయాణించడానికి ఎక్కువ సమయం వెచ్చించాల్సిన అవసరం ఉండదు. ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు ప్రయాణించగలుగుతారు. 2028 నాటికి బెంగళూరులో ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందిసరళా ఏవియేషన్‌ను అక్టోబర్ 2023లో అడ్రియన్ ష్మిత్, రాకేష్ గావోంకర్, శివం చౌహాన్




స్థాపించారు. ఈ స్టార్టప్ ఇటీవల యాక్సెల్ నేతృత్వంలోని సిరీస్ ం నిధులలో 10 మిలియన్ అమెరికన్ డాలర్లను సేకరించింది. ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్, జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ కూడా పాల్గొన్నారు. ఈ కంపెనీకి భారతదేశపు మొట్టమొదటి మహిళా పైలట్ సరళా థక్రాల్ పేరు పెట్టారు.బెంగళూరు తర్వాత ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో కూడా తమ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సరళ ఏవియేషన్ తెలిపింది. ఇది కాకుండా తక్షణ వైద్య సేవలను అందించడానికి కంపెనీ ఉచిత అంబులెన్స్ సేవను ప్రారంభిస్తుంది.

# వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు

**న్యూఢిల్లీ :** మరికొన్ని వారాల్లో కేంద్ర బడ్జెట్ 2025-26 రానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈసారి కేంద్ర బడ్జెట్ ప్రకటనలో కీలక విషయాలు ప్రస్తావించనుంది. ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ మేరకు తాజాగా సోషల్ మీడియాలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ పోస్ట్ పెట్టింది. అందులో సెమీకండక్టర్స్, డిస్‌ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం.. ప్రోగ్రామ్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ డిజైనింగ్ కంపెనీలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. 2021, డిసెంబర్ 15వ తేదీన ఆమోదించబడిన సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తాయని అంచనా. అంతేకాకుండా, దేశ యువతకు ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 25 వేల ప్రత్యక్ష ఉద్యోగాలను, మరో 60 వేల పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇది దేశ సాంకేతిక శ్రామికశక్తిని పెంచడంలో కీలక మైలురాయిగా మారనుంది. సెమీకండక్టర్ల ప్యాకేజింగ్, డిజైనింగ్‌లో పాల్గొన్న కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం




ప్రధాన లక్ష్యం. ఇది విస్తృత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం పురోగతికి కూడా దోహదపడనుంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద రూ. 6.14 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని, రూ. 3.12 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. ఇది ఈ రంగంలో 1.28 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించింది. అంతేకాకుండా ఈ పథకం ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పవర్‌హౌస్‌గా భారత్‌ని బలోపేతం చేసింది. మునుముందు విక్షిత్ భారత్ సాధించడంలో కన్వర్జెన్స్, కమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీస్ సాంకేతికతలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆశా భావం వ్యక్తంచేసింది. బలమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్, పెట్టుబడులతో.. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీలో అగ్రగామిగా భారత్ ఎదగనుందని, ప్రపంచ సరఫరా చైన్‌కు, ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలోనూ గణనీయంగా దోహదం చేయస్తుందని పేర్కొంది.

# మెగా ర్యాలీలతో హెురెత్తనున్న బీజేపీ ప్రచారం

**న్యూఢిల్లీ:** గెలుపే లక్ష్యంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పావులు కదుపుతున్న భారతీయ జనాతా పార్టీ భారీ ర్యాలీలకు సిద్ధమవుతోంది. ప్రచారానికి మరో రెండు వారాలు మాత్రమే మిగిలి ఉండటంతో హేమాహేమీలు ప్రచారరంగంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, మనోహర్ లాల్ ఖట్టార్, నితిన్ గడ్కరి తదితత ప్రముఖులు సుడిగాలి ప్రచారం సాగించనున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఢిల్లీలో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లనున్నారు. యోగి అదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి, హిమంత బిస్వా శర్మ తదితరులు ప్రచారంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి చివరి వారంలో మూడు నుంచి నాలుగు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకునేందుకు జనవరి 23 నుంచి వరుస ర్యాలీల్లో యోగి ఆదిత్యనాథ్ దిగుతున్నారు. కిరారి, ఔటర్ ఢిల్లీ, కేశవ్ పూరమ్,



వాయవ్య ఢిల్లీ, షహదర, కరోల్ బాగ్, నజఫ్‌గఢ్, మెహ్రౌలి, సౌత్ ఢిలలీ, మయూర్ విహార్ సహ పలు ప్రాంతాల్లో 14 ర్యాలీల్లో ఆయన పాల్గొంటారు. పూర్వాంచల్ ప్రముఖ నేతలైన రవి కిషన్, మనోజ్ తివారి, సమ్రాట్ చౌదరి, గిరిరాజ్ సింగ్ సైతం 23న పలు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ బైక్ ర్యాలీలు కూడా నిర్వహించనుంది. బీజేపీ ఇప్పటికే 2,500 చిన్న చిన్న సమావేశాలు, డ్రాయింగ్ రూమ్ సమావేశాలు నిర్వహించింది. మకర సంక్రాతి రోజున 50 బైఠక్‌లు (మీటింగ్స్) నిర్వహించింది. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే కలిగే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి ఆ పార్టీ తీసుకువెళ్తోంది. పూర్వాంచల్ ఓటర్లు దాదాపు 50 శాతం మంది ఢిల్లీలో ఉన్నట్టు అంచనా వేస్తున్న కమలనాథులు ప్రధానంగా ఆ ఓట్లపై దృష్టిసారిస్తున్నారు. పూర్వాంచల్ నుంచి వచ్చి మురికివాడల్లో ఉంటున్న ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. కాగా, ప్రధానమంత్రి మోదీ మంగళవారంనాడు 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంతో ఆన్‌లైన్‌లో బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్ గరియాబంద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ ఇప్పటి వరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని కుల్హాది ఘాట్‌లోని అటవీ ప్రాంతాన్ని వెయ్యి మందికిపైగా భద్రతా బలగాలు అన్ని వైపులా చుట్టుముట్టాయి. అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కున్నట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌లో ఓ జవాన్‌ను గాయపడ్డాడు. గాయపడ్డ జవాన్‌ను విమానంలో రాయ్‌పూర్‌కు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పూర్ జోన్ ఐడీ అమ్రేష్ మిశ్రా తెలిపారు. సంఘటనా స్థలంలో ఏకే 47, ఎస్‌ఎల్‌ఆర్, ఇన్సాస్ తదితర ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుల్హాది ఘాట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి భద్రతా దళాలు, నక్సలైట్ల



మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోందని.. ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లుగా సమాచారం అందిందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మార్చి 2026 నాటికి దేశం, రాష్ట్రంలో నక్సలైట్స్‌ను అంతం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సంకల్పం మేరకు భద్రతా బలగాలు ఈ విషయంలో నిరంతరం విజయం సాధిస్తూ లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బలగాలకు ప్రశంసించిన ఆయన.. ధైర్య సాహసాలకు వందనం చేస్తున్నానన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తలపై కోటి రివార్డు ఉన్న జైరామ్ అలియాస్ చలపతి ప్రాణాలు కోల్పోయారు. ఆయన కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నట్లు సమాచారం. అలాగే, సీనియర్ మావోయిస్టు సైతం మృతి చెందినట్లు తెలుస్తున్నది. ఇక గరియాబంద్ ఆపరేషన్‌లో గ్రూప్ ఈ30, కోబ్రా 207, సీఆర్పీఎఫ్ 65, 211 బెటాలియన్, ఎస్‌ఓసీ నువాపాడా సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు, ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన రెండు, సీఆర్పీఎఫ్‌కు చెందిన ఐదు బృందాలు పాల్గొన్నాయి.


## కంగనాకు కలిసి రాని కాలం

**ముంబై :** బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ నటించిన.. ఎమర్జెన్సీ సినిమాను వివాదాలు వీడటం లేదు. సినిమా షూటింగ్ మొదలు విడుదలయ్యే వరకు అనేక ఆటంకాలను ఎదుర్కొన్న కంగనా.. మూవీ రిలీజ్ అయ్యాక కూడా నిరసనలను ఎదుర్కొంటున్నారు. పంజాబ్‌లో పలు సిక్కు సంఘాలు ఎమర్జెన్సీ సినిమాను బ్యాన్ చేయాలని ఆందోళనకు దిగాయి.మాజీ ప్రధానమంత్రి ఇందిరా జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఎమర్జెన్సీ సినిమా వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. బయోపిక్ మూవీని ప్రకటించినప్పటి నుంచి కాంగ్రెస్ అభ్యంతరం తెలుపుతూ వచ్చింది. సినిమా షూటింగ్ ముగిశాక సెన్సార్ సర్టిఫికెట్ కోసం కంగనా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. అన్ని అడ్డంకులను ఎదుర్కొన్న కంగనా సినిమాను రిలీజ్ చేశారు.ఎమర్జెన్సీ సినిమా రిలీజ్ అయ్యాక కూడా కంగనా నిరసనలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎమర్జెన్సీ సినిమా ప్రదర్శనను నిలిపివేయాలంటూ పంజాజ్‌లో ఆందోళనలు మిన్నంటాయి. పలు సిక్కు సంఘాలు థియేటర్ల ముందు ఆందోళనకు దిగాయి. అమృత్‌సర్‌లోని థియేటర్ల ముందు ఎస్జీపీసీ సభ్యులు నిరసనకు దిగారు. ఎమర్జెన్సీ చిత్రంపై బ్యాన్ విధించాలని డిమాండ్ చేశారు సిక్కు సంఘాల నేతలు. పరిస్థితి చేయి దాటితే పంజాబ్ ప్రభుత్వానిదే బాధ్యత అంటూ అల్టిమేటం జారీ చేశారు. దీంతో థియేటర్ల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేసింది రాష్ట్రప్రభుత్వం.కంగనా రనౌత్ ఎంపీగా ఎన్నికయ్యాక కూడా ఇలాంటి సినిమాలు చేయడం సరికాదన్నారు సిక్కు సంఘాల నేతలు.

## సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు

**కోల్ కత్తా :** దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు జనవరి 18, శనివారం తీర్పు వెలువరించింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. తాజాగా జనవరి 20, సోమవారం అతడికి శిక్ష ఖరారు చేసింది. నిందితుడికి జీవితఖైదు(మరణించే వరకు జైల్లోనే) విధించింది. 50,000 జరిమానా కూడా వేస్తూ సీల్దా కోర్టు తీర్పునిచ్చింది. ఇక బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం ఇవ్వాలని.. పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సీల్దా కోర్టు ఆదేశించింది.గత ఏడాది ఆగస్ట్9వ తేదీన కోల్‌కతా ఆర్‌జీకర్ ఆస్పత్రిలో దారుణం జరిగింది. జూనియర్ డాక్టర్‌పై దారుణంగా అత్యాచారం చేసి చంపేశాడు ఉన్మాది సంజయ్‌రాయ్.. ఆగస్ట్ 10వ తేదీన సంజయ్‌రాయ్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం చెలరేగింది. నవంబర్ 12న కోర్టు విచారణ ప్రారంభమైంది. పలుమార్లు ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత సీల్దా కోర్టు అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్.. జనవరి 18న సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చుతూ తీర్పును వెల్లడించారు. ఃఔా 64 సెక్షన్‌తో అత్యాచారం కేసు , ఃఔా సెక్షన్ 66 కింద అత్యాచారంతో చనిపోవడానికి కారకుడయ్యాడని కేసు, ఃఔా 103(1) సెక్షన్‌తో హత్య కేసు కింద సంజయ్‌రాయ్‌ను దోషిగా నిర్ధారించింది కోర్టు.. నేరం జరిగిన 162 రోజుల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది.కోర్టులో వాదనలు సందర్భంగా నిందితుడికి ఉరి శిక్ష విధించాలని అఃఎ వాదించింది. భారత్ న్యాయ సంహిత సెక్షన్ 64, 66, 103(1) ప్రకారం దోషిగా తేలిన సంజయ్‌రాయ్‌కి ఉరే సరని వెర్షన్ వినిపించింది. అటు.. ఈ కేసులో తీర్పునకు ముందు సంజయ్‌రాయ్ తన వాదన చెప్పుకున్నాడు. విచారణ సమయంలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కోర్టుకు చెప్పాడు. ఎలాంటి కారణం లేకుండా తనపై అభియోగాలు మోపారని, బలవంతంగా పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని అన్నాడు. తాను రుద్రాక్షమాల ధరిస్తానని చెప్పాడు.. తాను తప్పు చేసి ఉంటే, రుద్రాక్ష పూసలు తెగిపోయి ఉండాలని కానీ అలా జరగలేదని అన్నాడు. తాను ఎలాంటి తప్పు చేయలేదని సంజయ్ రాయ్ బుకాయించాడు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి.. దోషికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు.

## మహాకుంభ్‌కు మోదీ..



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగనుంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**కీలకమైన నాలుగు పవిత్ర స్నానాలు**

మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. జనవరి 29న మౌన అమావాశ్య (రెండవ షాహి స్నాన్), ఫిబ్రవరి 3న వసంత పంచమి (మూడో సాహి స్నాన్), ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి (మూడో షాహి స్నాన్), ఫిబ్రవరి 26 మహా శివరాత్రి (నాలుగో షాహి స్నాన్) ఉన్నాయి.

## టర్కీ అగ్నిప్రమాదం



టర్కీ లోని స్కీ రిసార్టు హెూటల్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 66కు పెరిగింది. క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది. బోలో ప్రావిన్స్‌లోని గ్రాండ్ కర్తాల్ హెూటల్‌లో ఈ ప్రమాదం జరిగింది. 12 అంతస్తులు ఉన్న ఆ హెూటల్‌లో తెల్లవారుజామున 3.30 గంటలకు అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద సమయంలో హెూటల్లో కస్టమర్లు కొందరు బెడ్ షీట్లు, బ్లాంకెట్ల సాయంతో రూమ్‌ల నుంచి కిందకు వచ్చే ప్రయత్నంచేశారు. ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అందరూ నిద్రలో ఉన్నప్పుడు నిప్పు అంటుకున్నదని, వెంటనే బయటకు పరుగులు తీశామని ఓ స్కీయింగ్ ఇన్‌స్ట్రక్టర్ తెలిపారు. హెూటల్ గదుల్లో పొగ కమ్ముకుపోవడంతో గెస్టులు ఫైర్ ఎస్కేప్‌ను గుర్తించడం కష్టంగా మారిందన్నారు. హెూటల్‌కు చెందిన రూఫ్‌తోపాటు టాప్ ఫ్లోర్లు కూడా అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. గ్రాండ్ కర్తాల్ హెూటల్‌లో మొత్తం 161 రూమ్‌లు ఉన్నాయి. దేశ రాజధాని ఇస్తాంబుల్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొరొగ్లు పర్వతాల్లో స్కీ రిసార్టు ఉన్నది. కాగా స్కూళ్లకు సెమిస్టర్ సెలువులు ఇవ్వడంతో రిసార్టులన్నీ పూర్తిగా గెస్టులతో నిండిపోయాయి. ప్రమాదం జరిగిన హెూటల్ వద్దకు 30 ఫైర్ ట్రక్కులు, 28 అంబులెన్సులను పంపారు.

# మాజీ సర్పంచులు అల్లాడుతున్నారు!

-మొదటిపేజీ తరువాయి

విధాలా సహాయ సహకారాలందిస్తోందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అభివృద్దే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో 3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ భవన ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనేమన్నారంటే:

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసే ఉంటాం. అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నాం. కొట్లాడుకునే జమానా పోయింది. గతంలో నన్ను ఏ అభివృద్ధి కార్యక్రమానికి పిలవకపోయే వారు. ఈసారి పిలిచారు. వచ్చిన. 3 కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ను ప్రారంభించు కోవడం సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. తెలంగాణలో 30 లక్షల మంది రైతులకు ఏటా 6 వేల చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నం. యూరియా కొరత లేకుండా చేస్తున్నాం. అట్లాగే ఎరువుల మీద ఇప్పటి వరకు దాదాపు 30 వేల కోట్ల రూపాయల సబ్సిడీని తెలంగాణ రైతులకు అందించిన ఘనత మోదీగారిదే. ఒక్కో యూరియా బస్తా మీద 2,236 లు సబ్సిడీ ఇస్తున్నాం. రామగుండంలో యూరియా పరిశ్రమ ఏర్పాటు చేసి ఎరువుల కొరత అనేది లేకుండా, చెప్పులు లైన్లో పెట్టి రోజుల తరబడి ఎదురుచూసే పనిలేకుండా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. యూరియా బస్తాలు మోసే పనిలేకుండా నానో యూరియా ప్యాకెట్లను అందిస్తోంది.

అట్లాగే ఈ వేదిక మీద కోరుతున్నా. రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులున్నరు. వీళ్లందరికీ



దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలి. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 5 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇయాళ ఏ గ్రామానికి వెళ్లినా పల్లె ప్రగతి, రైతు వేదిక, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, హరిత వనం, కమ్యూనిటీ హాల్,. హైమాస్ లైట్స్, అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలన్నీ కళ్ల ముందే కన్పిస్తున్నాయి. ఇవన్నీ జరిగాయంటే అది తాజా మాజీ సర్పంచులవల్లే. గ్రామ పంచాయతీల్లో ఆయా అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిధులను విడుదల చేయడంవల్లే ఈ అభివృద్ధి సాధ్యమైంది. కానీ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులివ్వకుండా మాజీ సర్పంచులను వేధించడం సరికాదు. వాళ్లను బాధను అర్ధం చేసుకుని వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని కోరుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందనే భావిస్తున్నా.

మానకొండూరు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చాలా తెలివైనోడు నవ్వుతూ గతంలో గన్నేరు వరం బేగంపేట రోడ్డు నిర్మించాలని నా వెంట పడ్డారు. అది శాంక్షన్ కాగానే ఇప్పుడు గన్నేరువరం పై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. తప్పకుండా ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. అందరదూ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఎక్కువగా కొట్లాడితే, ఆవేశ పడితే ఆరోగ్యం ఖరాబైతది. ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే ఎజెండా. నాకైనా ఓట్లేసింది ప్రజలే. కవ్వంపల్లి సత్యనారాయణకైనా, గెలిచిన బీఆర్ఎస్ నేతలకైనా ఓట్లేసింది ప్రజలే. కాబట్టి అందరం కలిసి ప్రజల కోసమే పనిచేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నది నా ఉద్దేశం. మేమైతే ఎలాంటి బేషజాలు లేకుండా పనిచేస్తాం. ఎక్కడైనా సర్వసభ్య సమావేశం పెడితే కొట్టుకునే పరిస్థితి వచ్చింది. అది సరికాదు. మన దగ్గర ఇకపై అలాంటి పరిస్థితి రావొద్దు. కలిసి కట్టుగా పనిచేసి ప్రజల కోసం పనిచేద్దాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ప్రజా సమస్యలను పరిష్కరిద్దాం. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తేలికగా రుణాలు పొందే వెసులు బాటు ఉంది. దానిని వినియోగించుకోవాలని రైతులను కోరుతున్నా. అట్లాగే లోన్లు తీసుకున్న వారంతా సకాలంలో చెల్లిస్తే.. మిగిలిన వాళ్లకు కూడా ఈజీగా లోన్లు ఇచ్చే అవకాశముంది. తద్వారా ప్రాథమిక సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుతున్నా. కార్పొరేట్ స్థాయిలో ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిన శరత్ రావును అభినందిస్తున్నా.

గతంలో గన్నేరువరం బెజ్జంకి రోడ్డు విషయంలో ఎవరో రాసి ఇచ్చిన దానిని చూడకుండా అప్పటికప్పుడు చదివిన. ఆ తరువాత ఇక్కడోళ్లే నా దిష్టిబొమ్మలు తగలబెట్టారు. కొందరైతే నా చావును కూడా కోరుకున్నారు. ఈసారి అట్లాకాకుండా అన్ని ఆలోచించే హామీలిస్తా మీరు రాసిచ్చిన దానిపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటా.

# తెలంగాణ భవన్ కాదు.. తెలంగాణ జనతా గ్యారేజ్

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ కార్మిక విభాగం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పాల్గొన్నారు. ఇది తెలంగాణ భవన్ కాదు తెలంగాణ జనతా గ్యారేజ్ అని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన కూడా పోరాటపటిమ పోలేదన్న రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ కార్మిక విభాగం పోరాడుతుంది హమాలీల సమస్యలు ఏంటో తెలుసుకోకుండానే చాలామంది ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రంలో పనిచేశారు కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాక మొదటి 15 రోజుల్లోనే హమాలీలను పిలుచుకొని మాట్లాడి వాళ్ళ సమస్యలను పరిష్కరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఎనిమిది రూపాయలు ఉన్న హమాలీ కూలీ ఆయ హయాంలోనే 26 రూపాయలకు చేరింది. కరోనా కాలంలో కెసిఆర్ ప్రెస్ మీట్ కి తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా టీవీల ముందు ఎదురు చూశారు. ఆయన చెప్పే మాట వినాలి అని చూశారు 35 లక్షల మంది వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అన్న కేసీఆర్ గారు, మనసున్న ముఖ్యమంత్రిగా, కార్మిక పక్షపాతిగా కరోనా కాలంలో వలస కార్మికులు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు సహాయం చేసి, భోజనం పెట్టి ప్రత్యేకంగా రైళ్ళను ఏర్పాటు చేసి వాళ్ళందర్నీ స్వస్థలాలకు పంపిన ఏకైక ముఖ్యమంత్రి ఈ దేశంలో కేసీఆర్ ఒక్కరే. అది కేసీఆర్ నాయకత్వం. కార్మికుల పట్ల ఉన్న ఆయనకున్న ప్రేమ వలస కార్మికులు తెలంగాణ వాళ్లు కాదని తెలిసినా, వాళ్ళు ఎవరూ తనకు ఓటు వేయరని తెలిసినా కూడా మనసున్న ముఖ్యమంత్రిగా కార్మిక పక్షపాతిగా కెసిఆర్ గారు వాళ్ల కోసం పనిచేశారు. 2004లో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బీడీ కార్మికులకు దేశవ్యాప్తంగా వేలాది ఇండ్లను కార్మిక కేసీఆర్ గారు మంజూరు చేశారు అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 2005వ సంవత్సరంలోనే కార్మిక శాఖ మంత్రిగా నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఒప్పించి అర్జున్ సైన్ గుప్తా అనే ఆర్థికవేత్త ఆధ్వర్యంలో కమిటీ వేసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని అందులో మెంబర్ గా చేసి ఒక నివేదిక తయారుచేయించారు. సఫాయి అన్నా నీకు సలాం అన్న ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ తప్ప ఇంకెవరూ లేరు. సఫారీ కార్మికుల సంక్షేమం కోసం కేసీఆర్ గారు ఎన్నో పథకాలను అమలు చేశారు. ఒక్క జిహెచ్ఎంసి లోనే సఫాయి కార్మికులకు మూడుసార్లు జీతం పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే ఆనాటి పాలకులు అంగన్వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కిస్తే కేసీఆర్ గారు అదే అంగన్వాడీ టీచర్లకు 4500 ఉన్న జీతాన్ని 13,650 కి పెంచారు. మినీ అంగన్వాడి టీచర్లకు 2200గా ఉన్న జీతాన్ని 7800 చేశారు. 2014లో ఆశా వర్కర్లకు 2500 రూపాయల జీతం ఉంటే దాన్ని 9750 కు పెంచారు. ఆర్పి లకు ఆరువేల రూపాయల జీతం ఇచ్చారు. అయితే ఆరు నెలల నుంచి ఆర్పి లకు జీతాలు దిక్కులేవు.

మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలల నుంచి జీతాలు లేవు. అయినా ముఖ్యమంత్రి ఫస్ట్ తారీకు జీతాలు ఇస్తుందని అబద్ధాలు చెబుతున్నాడు. 9000 ఉన్న తమ జీతాన్ని 27 వేలకు పెంచి పెంచింది కేసీఆర్ అని ఒక హోంగార్డు కళ్ళలో నీళ్ళు తెచ్చుకొని చెప్పాడు. కెసిఆర్ గారు ఉంటే పోలీస్ వారితో సమానంగా తమకు పేస్కేలు ఉండేదని ఆ హోంగార్డ్ చెప్పాడు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల కంటే అత్యధిక పే స్కేల్ తెలంగాణ ఉద్యోగులకు ఇస్తానని ఉద్యమ సమయంలోనే కేసీఆర్ గారు చెప్పారు. చెప్పిన మాట ప్రకారం 73% జీతాలను తెలంగాణ ఉద్యోగులకు పెంచారు. భారతదేశంలోనే ప్రభుత్వ ఉద్యోగులకు అత్యధికంగా జీతాలు ఇచ్చే రాష్ట్రం గా తెలంగాణను కేసీఆర్ గారు నిలిపారు మూడున్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు దాదాపు 12 లక్షల మంది ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు పిఆర్సిని వర్తింప చేసిన ఒకే ఒక్క ప్రభుత్వం భారత దేశంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రమే ఇప్పటివరకు దేశంలో



ఏ ముఖ్యమంత్రి కూడా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి వర్తింప చేయలేదు. ఒక కేసీఆర్ గారు వచ్చినంకనే అది ఆనవాయితీగా మారింది. రేపు కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఇవ్వక తప్పదు. గుడి పూజారులకు మస్జిద్ల మౌలానా, ఇమామ్లకు గౌరవ వేతనం ఇచ్చిన ఒకే ఒక్క నాయకుడు భారత దేశంలో కేసీఆర్ కమ్యూనిస్టు ప్రభుత్వాలు కూడా భారతదేశంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వలేదు. నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికుల కు 2016 రూపాయల పెన్షన్ ఇచ్చి వాళ్ళని ఆదుకున్న నాయకుడు కేసీఆర్ ఒక్కడే భవన నిర్మాణ కార్మికులకు బీమాతో ధీమా ఇచ్చిన నాయకుడు కేసీఆర్ క్యాబ్ ఆటో డ్రైవర్లకు 5 లక్షల ప్రమాద బీమా చ్చిన నాయకుడు కేసీఆర్ కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడు అన్న కాంగ్రెస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మిక విభాగం మీద ఉంది. భూముల విలువ పెరిగితే కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉంటుంది. భవిష్యత్తుపై ఒక విశ్వాసం ఏర్పడుతుంది కేసీఆర్ గారు అదే చేశారు కాంగ్రెస్ నాయకులు వచ్చి బక్వాస్ బోగస్ మాటలు మాట్లాడుతున్నారు. 2014లో కాంగ్రెస్ వాళు రాష్ట్రాన్ని అప్పచెప్పినప్పుడు మన రాష్ట్రానికి ఉన్న అప్పు 72 వేల కోట్ల రూపాయలు. రాష్ట్ర తలసరి ఆదాయం ఒక లక్ష 14 వేల రూపాయలు, 369 కోట్ల రెవెన్యూ మిగులు ఉండేది. బీఆర్ఎస్ అధికారం నుంచి దిగిపోయే సమయానికి తెలంగాణ తలసరి ఆదాయం మూడు లక్షల 56 వేల రూపాయలు . 5944 కోట్ల రూపాయల రెవిన్యూ సర్ ప్లస్ రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్ గారు మార్చారు. మూడు లక్షల కోట్ల బడ్జెట్ తో కాంగ్రెస్ వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగించాం ఒకప్పుడు ఉద్యోగ విరమణ సమయంలో ఇల్లు కావాలనుకునేవారు కానీ ఇప్పుడు ఉద్యోగం లో చేరే సమయానికే ఇల్లు ఉండాలని కోరుకుంటున్నారు. సమాజంలో వచ్చిన మార్పు ఇది 2014 నుంచి 2023 వరకు పాత బకాయిలు కట్టుకుంట, ఇంటింటికి మంచి నీళ్లు ఇచ్చుకుంటూ, కరెంటు సమస్య పరిష్కరించుకొని, రైతుబంధు, రుణమాఫీ రూపంలో రైతుల ఖాతాల్లో లక్ష కోట్లు వేసుకుంటూ, ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టుకుంట, చెరువులను బాగు చేసుకుంట, ఊర్లను బాగు చేసుకుంట, తెలంగాణ ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటూ కేసీఆర్ గారు చేసిన అప్పు నాలుగు లక్షల 17 వేల కోట్లు అంటే సంవత్సరానికి 40 వేల కోట్ల రూపాయలు. ఇది అప్పు కాదు పెట్టుబడి అప్పుచేసి నల్గొండ జిల్లా దామరచర్లలో 4 వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని కట్టాం. దాన్ని అప్పు అంటారా? పెట్టుబడి అంటారా ? అది భవిష్యత్తు మీద పెట్టిన పెట్టుబడి. కరెంటు లేకపోతే పారిశ్రామిక రంగం ఎలా నడుస్తుంది? కార్మికులకు ఉపాధి ఎలా దొరుకుతుంది ?తెలంగాణ భవిష్యత్తుకు అవసరం ఉన్న ఒక్కొక్క దాన్ని కేసీఆర్ గారు నిర్మించారు. కాళేశ్వరం కావచ్చు , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కావచ్చు, సీతారామ ప్రాజెక్టు కావచ్చు ,దామెర చర్ల విద్యుత్ కేంద్రం కావచ్చు, యాదాద్రి గుడి కావచ్చు, 33 జిల్లాల్లో 33 మెడికల్ కాలేజీలు కావచ్చు ,2600 రైతు వేదికలు కావచ్చు,

లక్ష కోట్ల రూపాయలు రైతులకు ఖాతాల్లో వేయడం తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం భావితరాల భవిష్యత్తు కోసం కేసీఆర్ గారు పెట్టుబడి పెట్టిండు 50 ఏళ్లు దేశాన్ని నడిపిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి మొత్తం తెలుసని ఆనాడు ఒక టీవీ చర్చిలో భట్టి విక్రమార్క చెప్పారు. సంపద సృష్టించడం మాకు తెలుసని కాంగ్రెస్ నాయకులు గప్పాలు కొట్టారు. వంద రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని ఆనాడు ఎన్నికల ప్రచారంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు ప్రజలకు హామీ ఇచ్చిండు. 8000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు ఇప్పటిదాకా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదు. పెన్షన్లు రావడం లేదు. కోర్టుకు పోతున్నవారికి రిలీఫ్స్ దొరుకుతుంది. ఐదు డిఏలు ఉంటే ఒకటే ఇచ్చిండు పిఆర్సి దిక్కు చూడలేదు. జీతాలు ఇచ్చుడే ఎక్కువ అని మాట్లాడుతున్నారు. ఆనాడు కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చినప్పుడు బడ్జెట్ ఎంత ? ఆనాడు అప్పు ఎంత ? ఆస్తులు ఎన్ని ?సంవత్సరానికి 40 వేల కోట్ల అప్పుచేసి కెసిఆర్ ఎన్నో పనులను పథకాలను ప్రాజెక్టులను చేసిండు ఒక లక్షా నలభై వేల కోట్ల రూపాయల అప్పును ఒక్క సంవత్సరంలోనే చేసిన రేవంత్ రెడ్డి ఎక్కడైనా ఒక కొత్త ఇటికె అన్న పెట్టాడా? కొత్త పైప్ లైన్ వేశాడా ? కొత్త కాలువ తవ్విండా? రైతుబంధు పెంచిండా? ఒక కార్మికుడికైనా లాభం చేసిండా? ఆడబిడ్డలకు 2500 రూపాయలు ఇచ్చిండా? ఆడబిడ్డల లగ్గానికి తులం బంగారం ఇచ్చిండా? చదువుకున్న పిల్లలకు స్కూటీ ఇచ్చిండా?

ఇవన్నీ చేయకుండానే సంవత్సరంలో 1,40,000 కోట్ల రూపాయల అప్పు రేవంత్ రెడ్డి ఎలా చేసిండో తెలంగాణ ప్రజలు నిలదీయాలి. ఆ పైసలన్ని ఎక్కడికిపోయినయో అడగాలిప్రజలకు ఒక్క మేలు కూడా చేయని రేవంత్ రెడ్డి ఢిల్లీకి మాత్రం మూటల్ని మోసే పనిని నిజాయితీగా చేసిండు. తన పదవి కాపాడుకోవడం కోసం వేల కోట్ల రూపాయలను ఢిల్లీకి తరలించుకుపోయిండుగిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తానని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించారు కానీ ఇప్పటిదాకా దాని గురించి అతీ గతీ లేదు. ఆటో డ్రైవర్ల కోసం ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ఎక్కువగా నష్టపోతున్నది కార్మికులే 33 జిల్లాలకు బీఆర్ఎస్ కార్మిక విభాగానికి కొత్త కమిటీలను కొత్త నాయకులను ఎన్నుకోండి రేవంత్ రెడ్డికి చుక్కలు చూపించే నాయకులను ఎన్నుకోండి. కేసులకు భయపడొద్దు కాంగ్రెస్ ఇచ్చిన 40 హామీలను ప్రతిక్షణం గుర్తు చేద్దాం వెంబడిపడి ఈ నాలుగేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి చుక్కలు చూపించే బాధ్యతను కార్మిక విభాగం తీసుకోవాలి పార్టీ నాయకత్వం లీగల్ సేల్ కార్మిక విభాగానికి అండగా ఉంటుంది.

## పెట్టుబడుల వేట

-మొదటిపేజీ తరువాయి

విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది.

## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు




-మొదటిపేజీ తరువాయి

దృష్టి సారించాలని కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరిగిన ఓ జాతీయ సదస్సులో కిషన్ రెడ్డి ప్రసంగించారు. దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరమని, 2040 నాటికి డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అన్నారు. థర్మల్ పవర్ డిమాండ్‌లో 72 శాతం ఫలించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 2014తో పోలిస్తే బొగ్గు ఉత్పత్తి 76 శాతం పెరిగి 2024 నాటికి 997 మిలియన్ టన్నులకు చేరుకుందన్నారు. '2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ బొగ్గు ఉత్పత్తి విలువ దాదాపు రూ.1.86 లక్షల కోట్లు. కోల్ రంగం 2 శాతం సహకరిస్తుంది' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.8,500 కోట్లతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టును ప్రారంభించిందని కిషన్ రెడ్డి తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ గనుల అన్వేషణను ప్రోత్సహించడానికి ఇప్పటివరకు 329 ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని పేర్కొన్న కిషన్ రెడ్డి, ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడానికి , ఇలాంటి ట్రస్టులను ఏర్పాటు చేయడానికి నిధులను ఉపయోగించాలని రాష్ట్రాలను కోరారు. అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు కేంద్రం మైనింగ్ నిఘా వ్యవస్థను ప్రారంభించిందని, దీనిని అరికట్టేందుకు రాష్ట్రాల సహకారం తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు. గనుల రవాణా బిడ్డింగ్ ద్వారా 2015లో రూ.55,636 కోట్లు రాగా, 2024లో రాయల్టీ రూపంలో రాష్ట్రాలకు రూ.2.69 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కీలకమైన ఖనిజాల అన్వేషణలో దేశం త్వరలో గ్లోబల్ లీడర్‌గా అవతరించనుందని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఖనిజాలను పొందడానికి దేశం ప్రపంచ బిడ్‌లలో పాల్గొంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## కాళేశ్వరం టెన్షన్



-మొదటిపేజీ తరువాయి

అవకతవకలు జరిగినట్టు గుర్తించింది కమిషన్. కాళేశ్వరంపై విచారణ చేపట్టిన పీసీ ఘోష్ కమిషన్, ఆసక్తికర విషయాలు బయటకు తీసినట్టు సమాచారం. కాళేశ్వరం కమిషన్ల ప్రాజెక్టుగా మారిపోయినట్టు తెలుస్తోంది. కింది నుంచి పైస్థాయి వరకు ఏజెన్సీలు ముడుపులు ముట్ట జెప్పినట్టు ప్రభుత్వ వర్గాల మాట. ఈ క్రమంలో ప్రాజెక్టు అంచనాలను అమాంతంగాపెంచేశారు. ప్రాథమికంగా కొన్ని అంశాలను జ్యుడీషియల్ కమిషన్ నిర్ధారించినట్టు అంతర్గత సమాచారం. 204 పేజీలతో ప్రాథమిక రిపోర్టు ఘోష్ కమిషన్ రెడీ చేసింది. మార్చిలోగా తుది నివేదికను ప్రభుత్వానికి ఇవ్వనుంది. కాళేశ్వరం కమిషన్ మళ్లీ ఓపెన్ కోర్టు నిర్వహించనుంది. అప్పటి ఫైనాన్స్ స్పెషల్ సీఎస్, ఇతర ఆర్థిక శాఖ అధికారులను మళ్లీ ప్రశ్నించనుంది. ఎందుకంటే గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు రుణాల సమీకరణ కోసం అనుమతుల జారీలో ఆర్థికశాఖ కీలకపాత్ర పోషించింది. కార్పొరేషన్‌కు లేని ఆదాయాన్ని ఉన్నట్లు చూపించి రుణాలు సేకరించినట్టు తెలుస్తోంది. క్రమంలో అధికారులతోపాటు అప్పటి బీఆర్ఎస్ నేత ప్రకాష్ తోపాటు బ్యారేజీల నిర్మాణ సంస్థల ప్రతినిధులను రెండురోజుల్లో విచారించనుంది. మొత్తానికి కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పార్టీ కొంప కొల్లేరు చేయడం ఖాయమనే వాదన అప్పుడే నేతల్లో బలంగా వినిపిస్తోంది.

## పసుపు బోర్డు క్రెడిట్ వార్

**నిజామాబాద్ :** సంక్రాంతి కానుకగా.. తెలంగాణకు మోడీ సర్కార్ ఇచ్చిన కానుకగా.. పసుపు బోర్డు అంటూ బీజేపీ చేసిన ప్రచారపు ఆనందం కాసేపైనా నిలవలేదు. తాము లేఖ రాయడం వల్లే ఇదంతా జరిగినట్టుగా కాంగ్రెస్ మంత్రి తుమ్మల కామెంట్ చేయడంతో కాక చెలరేగింది. మంత్రి తుమ్మల కామెంట్‌పై ఎంపీ అరవింద్ బదులిస్తూ.. ఎడ్లబండి వెళ్తున్నప్పుడు తుమ్మల అనే ఈగ వాలి తానే చక్రాలను తిప్పుతున్నట్లు భావిస్తుందని ఎద్దేవా చేశారు. దీంతో తుమ్మల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం ఇదే అంశంపై స్పందించడంతో.. వ్యవహారం మరో మలుపు తీసుకుంది. కవితతో పాటు కేటీఆర్ సైతం సరిగ్గా ఇలాంటి అభిప్రాయమే వ్యక్తం చేయడంతో.. రఘునందన్ మరో కోణంలో ఈ అంశంపై స్పందించారు. ఏకంగా కవిత ఆరోగ్యంపై అనుచిత వ్యాఖ్యలు చేసి అడ్డంగా బుక్ అయ్యారు. పసుపుబోర్డును తాము స్వాగతిస్తున్నామనీ. అయితే ప్రారంభంపైనే తమకు తీవ్ర అభ్యంతరాలున్నాయన్నది కవిత వాదన. ఇదొక పార్టీ కార్యక్రమంలా నడిచిందని. తాము స్థానిక ప్రజా ప్రతినిధులమనీ.. మాకు ఆహ్వానాలు అందలేదనీ.. 2014 నుంచి 18 వరకూ పసుపుబోర్డు కోసం తాను పార్లమెంటు వేదికగా పోరాటం చేశాననీ.. పాలిటిక్స్ కోసం పసుపు బోర్డు ఏర్పాటు కాక పోతే దిగుమతులు ఆపాలి. రూ. 15 వేల మద్దతు ధర పసుపు రైతులకు ఇవ్వాలి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వెల్పూరులో ఉన్న 40 ఎకరాల స్పైసెస్ బోర్డు స్థలంలో పసుపు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు ఎమ్మెల్సీ కవిత. జక్రాన్ పల్లి దగ్గర ఎంపీ ధర్మపురి అరవింద్ ఎయిర్ పోర్టు తీసుకురావాలనీ, కంబోడియా మలేసియా లాంటి దేశాల నుంచి తక్కువ క్వాలిటీ పసుపు దిగుమతులు జరుగుతున్నాయనీ, ఇదే అంశంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను తాను రెండు సార్లు కలిశాననీ, బోర్డుతో పాటు మద్దతు ధర ఉంటే రైతులకు న్యాయం జరిగిందని గతం నుంచీ తాము ఇదే డిమాండ్ చేశామనీ అంటారు ఎమ్మెల్సీ కవిత. పసుపు బోర్డు వచ్చిన ఆనందంకన్నా.. ఈ నేతల పోరే తమను తీవ్రంగా బాధిస్తోందని వాపోతున్నారు పసుపు రైతులు. ఎవరు చేసినా రాష్ట్రాభివృద్ధికే చేయాలి కానీ.. ఈ పేరు కోసం పోరాటాలేంటి? ఆ సమయంలో అధికారంలో ఉన్నవారు.. తమ తమ రాజకీయ అవసరాల కోసం ఆయా.. పనులు చేయడం కూడా ఒక గొప్పేనా? అంటున్నారు. ఈ మాటలను విన్న సామాన్యులు.

## సంపాదకీయం

# గెలుపోటముల సమ్మిళితమే ట్రంప్

రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త, మీడియా పర్సనాలిటీ, రచయిత అయిన డొనాల్డ్ జాన్ ట్రంప్ జీవితం ఆద్యంతం జయాపజయాల సమ్మిళితం. పడిన ప్రతి సారి నూతనోత్తేజంతో ఆకాశమంత ఎత్తు ఎగిరే విచిత్ర, వివాదాస్పద తత్వం ట్రంప్‌ది. 70వ ఏట 2017-21 మధ్య అమెరికా 45వ అధ్యక్షుడిగా సేవలు అందించిన డొనాల్డ్ ట్రంప్, నేడు తన 78 ఏండ్ల వయస్సులో రెండవ సారి అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అత్యంత వయస్సు కలిగిన యూఎస్ అధ్యక్షుడిగా రికార్డు నెలకొల్పుతూ తన ప్రజాదరణతో పాటు ప్రత్యేకతను చాటుకున్నారు. ఫ్రెడ్రిక్ క్రిస్ట్ (ఫ్రెడ్) ట్రంప్-మెరీ అన్నేమాక్‌లియార్డ్ ట్రంప్ దంపతులకు 14 జూన్ 1946న న్యూయార్క్ క్వీన్స్‌లో మధ్య తరగతి కుటుంబంలో ఐదుగురి సంతానంలో 4వ సంతానంగా (మెరిసాన్నే, ఫ్రెఢ జూనియర్, ఎలిజబెత్, రాబర్ట్) జన్మించారు. తండ్రి 'ఫెడ్ ట్రంప్' రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పేరు గడించారు. బాల్యంలో డొనాల్డ్ ప్రవర్తన విచిత్రంగా, సమస్యాత్మకంగా ఉండేది. అతి చురుకుదనంతో కీవ్-ఫారెస్ట్/సందేహం స్కూల్-మ్యాన్‌హట్టన్ పాఠశాల్లో ఇతరులతో ఇమడడం కష్టంగా ఉండేది. డొనాల్డ్ ట్రంప్ ప్రవర్తనకు విసిగిపోయిన తండ్రి ఫ్రెడ్ ట్రంప్ మరో మార్గం దొరక్క డొనాల్డ్ ట్రంప్ క్రమశిక్షణారాహిత్యాన్ని గాడిలో పెట్టడానికి న్యూయార్క్ మిలటరీ అకాడమీలో చేర్పించారు. మిలటరీ అకాడమీలో క్రమశిక్షణను మెరుగుపరుచుకొని విద్యార్థి నాయకుడిగా, క్రీడాకారుడిగా పేరు తెచ్చుకున్నాడు. తన మోకాలి ఎముకల సమస్యతో వియత్నాం యుద్ధంలో పాల్గొనడానికి అర్హత కోల్పోయారు. పాఠశాల విద్య తర్వాత ఫోర్డమ్ యూనివర్సిటీ, పెన్సిల్‌వేనియా యూనివర్సిటీల్లో చదివి 1968లోఎకనమిక్స్ బాచిలర్స్ డిగ్రీ పొందారు.డిగ్రీ అనంతరం తండ్రి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చేరి మెలకువలు నేర్చుకొని, మాన్‌హట్టన్ ప్రాంతంలో తనదైన శైలిలో ఆకాశహర్మ్యాలు నిర్మించి మంచి రియల్ ఎస్టేట్ డెవలప్పర్‌గా పేరు గడించారు. అనతి కాలంలోనే న్యూయార్క్ సిటీలో సర్వాంగ సుందరంగా గ్రాండ్ హయత్ హొటల్, ట్రంప్ టవర్స్, ట్రంప్ వరల్డ్ టవర్, ట్రంప్ ఇంటర్నేషనల్ లాంటి అనేక ఆకాశహర్మ్యాలను విజయవంతంగా నిర్మించి తనదైన ముద్ర వేశారు. "శ్వేత జాతి అమెరికన్లకు మాత్రమే" పరిమితం అంటూ సంపన్నులకు విలాసవంతమైన గృహాలను నిర్మించి వివాదస్పదంగా మారారు. 2003-15 మధ్య ట్రంప్ నిర్వహించిన "ది అప్రెంటిస్", "ది సెలబ్రిటీ అప్రెంటిస్" అనే రెండు టివీ రియాలిటీ షోల ద్వారా తన కంపెనీలో ఉద్యోగాల ఎంపిక కార్యక్రమం విజయవంతంగా నడిపి అందరు అమెరికన్ల ఆదరణను పొందారు. గృహ సముదాయాలు, ఆకాశహర్మ్యాలు, హొటల్స్, క్యాసినోలు, గోల్ఫ్ కోర్సులు, అందాల పోటీలు(మిస్ యూఎస్ఏ, మిస్ టీన్ యూఎస్ఏ), పలు బ్రాండెడ్ ఉత్పత్తుల రంగాలతో తన "ట్రంప్ ఆర్గనైజేషన్స్" బ్రాండ్ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, అత్యంత సంపన్నుడిగా ఖ్యాతి గడిస్తూ విలాసవంచమైన జీవితాన్ని గడిపారు, నేడు గడుపుతున్నారు. తన సోదరుడు జూనియర్ ఫ్రెడ్ తాగుబోతుగా మారి అకాల మరణం చెందడంతో చలించిన డొనాల్డ్ ట్రంప్ తన జీవితాంతం ఆల్కహాల్, పొగ తాగనని ప్రతినబూనారు. డొనాల్డ్ ట్రంప్ సహ-రచయితగా "ది ఆర్ట్ ఆఫ్ ది డీల్", "థింక్ లైక్ ఏ చాంపియన్", "ది ఆర్ట్ ఆఫ్ ది కమింగ్ బ్యాక్" లాంటి పుస్తకాలు రచించారు. తన వ్యాపార జీవితంలో పలు మార్లు తన కంపెనీలు దివాళా తీయడం, అధిక నష్టాలపాలు కావడం, ఆర్థికంగా చితికిపోవడం, బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరించడం, పన్నుల ఎగవేత, నిధుల దుర్వినియోగం లాంటి పలు కష్టనష్టాలను దాటుకుంటూ పడిన చోటే లేచి నిలబడి తన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నిలదొక్కుకున్నారు. 2015లో తన వ్యక్తిగత అకడమిక్ వివరాలను బహిర్గతం చేయవద్దంటూ తాను చదివిన పాఠశాలలు, కాలేజీ బోర్డులను హెచ్చరించడం కూడా ట్రంప్‌కే చెల్లింది. రిపబ్లికన్ అధ్యక్షుడిగా రెండు సార్లు గెలిచిన డొనాల్డ్ ట్రంప్ 2001-09 మధ్య డెమెక్రాటిక్ పార్టీలో, 2011-12 మధ్య స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయాల్లో పనిచేశారు. తొలి దశలో అధ్యక్షుడిగా పలు కుంభకోణాలు, పక్షపాత దోరిణిలు, విచారణలు, అక్రమ లైంగిక సంబంధాలు లాంటివి ఎదుర్కొని అత్యంత వివాదస్పద అధ్యక్షుడిగా 'అన్‌ప్రెసిడెంటెడ్ (తనదైన కొత్తదనం)' అని పిలువబడ్డారు. ముగ్గురు భార్యలతో (ఇవానా జెలినికోవా(1977-90), మర్లా మాపిల్స్(1990-99), మెలానియా నాస్(2005 నుంచి నేటి వరకు) సంసారం చేసిన ట్రంప్‌కు ఐదుగురు (డొనాల్డ్ జూనియర్, ఇవాంకా, ఎరిక్, టఫెనీ, మరియానె బారాన్) సంతానం ఉన్నారు. 20 జనవరి 2025 రోజున అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ 2.0 అమెరికా ఫస్ట్, అమెరికా ది గ్రేట్ అగైన్, ఇక స్వర్ణయుగమే, మూడవ ప్రపంచ యుద్ధం వద్దు, అక్రమ వలసలపై ఉక్కుపాదం, ఉగ్రవాద సంస్థల మెడపై కత్తులు అంటూ చేసిన ప్రసంగం రానున్న రోజుల్లో నిజం కావాలని 78 ఏండ్ల టెంపర్ ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# విశాఖ ప్యాకేజీ తాత్కాలిక ఉపశమనమే!



కేంద్ర ప్రభుత్వ "క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ ఎఫైర్స్" (సి.సి.ఇ.ఎ) ప్రధాన మంత్రి మోడీ అధ్యక్షతన జనవరి 17న జరిగిన సమావేశంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ రివైవల్ ప్యాకేజీ కోసం రూ.11,440 కోట్లు కేటాయించినట్లు ప్రకటించింది. ఎన్‌డిఎ ప్రభుత్వం 6 నెలలు కష్టపడి ఉక్కు సంకల్పంతో సాధించిన ఘన విజయంగా రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వ అధినేతలు ప్రకటించారు. విశాఖ స్టీల్‌ను 100 శాతం ప్రైవేటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సుమారు గత నాలుగు సంవత్సరాల కాలంలో.. రాష్ట్ర ప్రజల మద్దతుతో కార్మిక వర్గం నిరంతర పోరాట ఫలితంగానే ఈ ప్యాకేజీ సాధ్యమైంది. స్టీల్ కార్మికులు, ప్రజలు పోరాడి సాధించుకున్న ప్యాకేజీ ఇది. ఈ ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం దేనికి ఖర్చు పెడుతుందో ముందు ముందు చూడాలి. అయితే ఈ ప్యాకేజీ విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు. తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఈ ప్యాకేజీని అందరూ ఆహ్వానిస్తున్నారు. అయితే ప్లాంటుకు ముఖ్యం స్వంత గనులు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.11,440 కోట్లలో రూ.1140 కోట్లు షేర్ ధనానికి అసలు, వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలి. ఈక్విటిగా కేటాయించిన రూ.10,300 కోట్లలో ఇప్పటికే రూ.1200 కోట్లు విశాఖ స్టీల్‌కు వినియోగించారు. కార్మికుల పి.ఎఫ్, జీతాలకు ఇందులో రూ. 1000 కోట్ల బకాయిలు చెల్లించాలి. 2025 ఆగస్టు నాటికి మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడిపి పూర్తి సామర్థ్యం సాలీనా 73 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పూర్తి ఉత్పత్తి సాధించడానికి సాలీనా రూ.18 వేల కోట్లు ముడి ఖనిజాలకు ఇప్పటి రేట్ల ప్రకారం ఖర్చు అవుతుంది. రెండు సంవత్సరాలలోనైనా 100 శాతం సామర్థ్యం సాధించడానికి ఇప్పుడు కేటాయించిన నిధులు ఏ మూలకూ సరిపోవు. కేవలం 7 లక్షల టన్నుల సామర్థ్యం వున్న కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య స్టీల్ ప్లాంట్‌కు రూ.18 వేల కోట్లు కేంద్రం కేటాయించింది. ఇద్దరు ఎంపీలతో కర్ణాటక రూ.18 వేల కోట్లు సాధించినా అక్కడ ఇంత ఆర్భాటం చేయలేకపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో గొప్పగా ప్రచారం చేయడం సంకీర్ణ ప్రభుత్వ ఘనత. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 100 శాతం అమ్మాలని నిర్ణయించిన 2021-22 సంవత్సరంలో కూడా విశాఖ స్టీల్ రూ.913 కోట్లు నికర లాభాలార్జించింది. రూ.28,215 కోట్లు అత్యధికంగా టర్నోవర్ పొందింది. గత మూడు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం, అదాని పోర్టులు ఉత్పత్తిని అడ్డుకుని విశాఖ స్టీల్‌ను నష్టాల్లోకి నెట్టాయి. విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి నిజాయితీతో కేంద్ర ప్రభుత్వం నిలబడితే ఈ నష్టాలు విశాఖ స్టీల్‌కు లెక్కలోకి రావు. 1991 నుంచి కేంద్ర ప్రభుత్వం ఒక్క కోటి రూపాయలు కూడా విశాఖ స్టీల్‌కు కేటాయించక పోయినా స్వంత లాభాలతో రూ. 22 వేల కోట్లు వెచ్చించి 73 లక్షల టన్నుల సామర్థ్యానికి చేరింది. భారీ స్టీల్ ప్లాంట్లకు ముడి ఖనిజమే ప్రధాన పెట్టుబడి. ముడి ఖనిజాల్లో ఇనుప ఖనిజం, కోకింగ్ కోల్ ప్రధానమైనవి. 2000 సంవత్సరం నుంచి ఇనుప ఖనిజం, కోకింగ్ కోల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2000 సంవత్సరంలో మార్కెట్‌లో టన్ను ఇనుప ఖనిజం రూ. 500 ఉంటే నేడు టన్ను 6000 నుండి 8000 రూపాయల వరకు ఎగబాకింది. కోకింగ్ కోల్ మన దేశంలో లభ్యం కాదు. విదేశాల నుండి దిగుమతి చేసుకుంటాం. 2018లో 48 డాలర్లు ఉన్న కోకింగ్ కోల్ ధర నేడు టన్ను 240 డాలర్లకు పెరిగింది. ప్రపంచంలో పుష్కలంగా ఇనుప ఖనిజం లభించే దేశాలలో భారతదేశం ఒకటి. కేంద్ర ప్రభుత్వం మన దేశంలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ రంగ స్టీల్ ప్లాంట్లకు ఇనుప ఖనిజం 100 సంవత్సరాలకు సరిపడా కేటాయించింది. టాటా, భిలాయ్, బొకారో, దుర్గాపూర్, రూర్కెలా వంటి స్టీల్ ప్లాంట్లు అన్నింటికీ ముడి ఖనిజం సమృద్ధిగా వుంది. వారితో విశాఖ స్టీల్ పోటీ పడాలి. మార్కెట్‌లో అన్ని స్టీల్‌ప్లాంట్ల అమ్మకాల రేట్లు ఒక్కటే. మైన్స్ అండ్ మినరల్స్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ చట్టం 1957 సెక్షన్ 17(1)(బి) ప్రకారం ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటికి ముడి ఖనిజం గనులు కేటాయించాలని ముడి ఖనిజం గనుల చట్టంలో స్పష్టంగా వుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు స్వంత గనుల కేటాయింపు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణ సమయంలో 1985లో విడుదల చేసిన డి.పి.ఆర్ ప్రకారం ఎన్.ఎమ్.డి.సి (నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్), బైలదిలా లోని నాలుగు, ఐదు బ్లాకుల్లో స్వంత గనులు విశాఖ స్టీల్‌కు కేటాయించాలి. ప్రభుత్వ రంగంలో 1990లో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కావాలనే, ప్రైవేటు చేయడానికే కేంద్ర ప్రభుత్వాలు స్వంత గనులు కేటాయించలేదు. స్వంత గనులు కేటాయిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ బలపడుతుంది. స్టీల్ రంగంలో విశాఖ స్టీల్ తిరుగులేని శక్తిగా ఎదుగుతుంది. పాలకులు వారి ఇష్టం వచ్చిన ప్రైవేటు కంపెనీలకు విశాఖ స్టీల్‌ను కారుచౌకగా కట్టబెట్టాలనే దురుద్దేశంతోనే విశాఖ స్టీల్‌కు నేటికీ స్వంత గనులు కేటాయించడానికి నిరాకరిస్తున్నారు. కనీసం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో విలీనం చేయాలన్న కార్మికుల డిమాండ్‌ను బి.జె.పి పాలకులు ఖాతరు చేయడంలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ దేశంలోకెల్లా సముద్ర తీరంలో 20 వేల ఎకరాల స్వంత భూములలో ఏర్పడిన ఏకైక భారీ స్టీల్ ప్లాంట్. నవరత్న గుర్తింపు పొందిన ఏకైక స్టీల్ ప్లాంట్ కూడా ఇదే. బంగారు బాతు లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాజేయడానికి కార్పొరేట్లు పోటీ పడుతున్నారు. వాటిని ప్రతిఘటించి విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా విశాల ఐక్య ఉద్యమం సాగించాలి. కార్మికుల పోరాటం, ప్రజల సంఘీభావం పరిఢవిల్లాలి.

# ధీరోదాత్తుడు రామానందతీర్థ



స్వామి రామానంద తీర్థ (అక్టోబర్ 3, 1903 - జనవరి 22, 1972) స్వాతంత్ర్య సమర యోధుడు, హైదరాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడిన మహా నాయకుడు, భారత పార్లమెంట్ సభ్యుడు, సన్యాసి, కార్మిక నాయకుడు, విద్యావేత్త. ఆయన అసలు పేరు వెంకటరావు ఖేడ్గీకర్. తండ్రి భాపూరావు, తల్లి యసుబాయి. 1903 అక్టోబరు 3వ తేదీన అప్పటి హైదరాబాదు సంస్థానంలోని గుల్బర్గా జిల్లా, ఝువర్గీ తాలూకా సింధ్గీ గ్రామంలో ఆయన జన్మించారు. ఆయన తండ్రి సన్యాసం స్వీకరించటంతో బంధువుల ఔదార్యంతో తన విద్యాభ్యాసాన్ని సాగించ వలసి వచ్చింది. లోకమాన్య బాల గంగాధర తిలక్‌ను ఈయన ఆదర్శంగా తీసుకున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉండగానే 1920 జూలై 31 వ తేదీ రాత్రి లోకమాన్య బాలగంగాధర తిలక్ కాలధర్మం చెందారన్న వార్త విని బ్రహ్మచారిగా తన జీవితాన్నంతా మాతృభూమి సేవకే అంకితం చేయగలను అని ప్రతిజ్ఞ చేసి, ఆ ప్రకారమే ఉండి పోయిన ధీరోధాత్తుడు ఆయన. గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని బడికి గాంధీ టోపి వేసుకుని వెళ్ళి తన నిరసన తెలిపి కొంత కాలం చదువుకు సెలవిచ్చారు. తరవాత పూనాలోని తిలక్ విద్యాపీఠ్‌లో మూడేళ్ళు అధ్యయనం చేసి, ప్రజాస్వామ్యం, దాని క్రమాభివృద్ధి అనే అంశంపై సిద్ధాంత వ్యాసం రాసి పూనా విశ్వవిద్యాలయానికి సమర్పించి ఎం.ఏ పట్టా పొందారు. కొంత కాలం ప్రసిద్ధ కార్మిక నాయకుడు ఎన్ ఎం జోషి కార్మికోద్యమంలో పాల్గొన్నారు. 1926 లో ఢిల్లీలో ఉండగా పాక్షిక పక్షవాతానికి గురై కొంత కాలానికి కోలుకున్నాడు. తన ఆరోగ్య పరిమితి దృష్ట్యా జోషి అనుమతితో కార్మికోద్యమానికి స్వస్తి చెప్పి ఒస్మనాబాద్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడిగా చేరారు. ఈ దరిమిలా హైదరాబాదు రాష్ట్రంలో హిందువులపై జరుపుతున్న దుశ్చర్యలు, ఆంక్షల గురించి తెలుసుకున్నారు. అప్పటి ప్రభుత్వం, హిందూ ఉన్నత పాఠశాల స్థాపనకు నిరాకరించింది. ఐతే ఓ లొసుగును ఉపయోగించుకుని ప్రాథమిక పాఠశాలను విస్తరించి ఉన్నత పాఠశాల నెలకొల్పాడు. ఆ స్కూల్ ప్రప్రథమ ప్రధానోపాధ్యాయుడిగా రామానంద తీర్థను నియమించడం జరిగింది. హిప్పర్గి పాఠశాల ప్రధానోపాధ్యాయుడై, ఆరు సంవత్సరాల పాటు ఆ విద్యా సంస్థను గురుకుల పద్ధతిపై చక్కగా ఆయన నిర్వహించారు. మరాఠ్వాడాలో ఉస్మానాబాదు జిల్లాలోని 1932లో స్వామి నారాయణ అనే గురువు ఆయనకు 'విద్వత్ సన్యాసం ' అనే పద్ధతి ప్రకారం సన్యాస దీక్ష ఇచ్చి, 'స్వామీ రామానంద తీర్థ' అని నామకరణం చేశారు. 1938లో రాజకీయ రంగంలోకి ప్రవేశించి ఆయన మహారాష్ట్ర పరిషత్తుకు కార్యదర్శిగా పనిచేసి, ఆ సంవత్సరమే తన నివాసాన్ని మోమినాబాదు నుంచి హైదరాబాదుకు ఆయన మార్చారు. నిజాం సంస్థానంలో ఆనాడు ఎవరూ పాలనా సంస్కరణల్ని కోరినా నవాబులు దానిని మతపరమైన అంశంగా చిత్రీకరించే వారు. దాంతో మత ప్రమేయం లేని ఒక రాజకీయ సంస్థ ఆవిర్భావం ఆవశ్యకమైంది. ఆ అవసరాన్ని తీరుస్తూ వెలిసిందే 'హైదరా బాద్ స్టేట్ కాంగ్రెస్. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అవసరాన్ని తొలిసారి గుర్తించింది స్వామి రామానంద తీర్థ. ఆయనే సంస్థ స్థాపనకు ప్రధాన కారకుడు. 1938, సెప్టెంబర్ 8న ఒక మహాజన సభ సమావేశాన్ని జరిపి అందులో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని నిర్ణయించారు. కానీ, ఈ సమావేశ ముందు రోజు 1938, సెప్టెంబర్ 8న అప్పటి హైదరాబాద్, ప్రధాని సర్ అక్బర్ హైదర్ ఈ సంస్థను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ సందర్భన చేశారు. అలా హైదరాబాద్ సంస్థానంలోనే కాదు... బహుశా దేశంలోనే ఆవిర్భావానికి ముందే నిషేధానికి గురైన సంస్థగా హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నిలిచింది. బూర్గుల రామకృష్ణా రావు హైదరాబాద్ స్టేట్ స్టేట్ కాం కాంగ్రెస్ మత సంస్థ కాదని ప్రభుత్వానికి తెలియజేస్తూ చర్చలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అహింసాయుత సత్యాగ్రహం ద్వారా మాత్రమే నిషేధాజ్ఞల్ని తొలిగింప చేసు కోవాలని కాంగ్రెస్ ప్రతినిధులు భావించారు. 1938 అక్టోబర్ లో సత్యాగ్రహం ప్రారంభమైంది. ఆ సంవత్సరం అక్టోబర్ 24న రావి నారాయణరెడ్డి, రామకృష్ణ దూత్, జనార్ధనరావు దేశాయ్, గోవిందరావు నానక్ కలిసి స్వామి రామానంద తీర్థ నేతృత్వంలో సత్యాగ్రహం చేశారు. వీరిలో సత్యాగ్రహం ఉద్యమ మొదటి డిక్టేటర్ (సర్వాధికారి) రామానంద తీర్థ కావడం గమనార్హం. ఈ క్రమంలో స్వామి రామానంద తీర్థను హైదరా బాదులో 1938 అక్టోబరు 27వ తేదీన ప్రభుత్వం బంధించి, 18 నెలలు కఠిన శిక్షకు గురి చేసింది. నిషేధం తొలగించని కారణంగా, తాను వ్యక్తిగత సత్యాగ్రహం చేస్తానని స్వామీజీ అప్పటి హైదరాబాద్ నిజాం ప్రభుత్వానికి తెలియ చేయగా, 1940 సెప్టెంబర్ 11 వ తేదీన ఆయనను బంధించి, ప్రజారక్షణ నిబంధనల క్రింద నిజామాబాద్ కారాగారంలో నిర్బంధంలో ఉంచారు. 1942-1950 సంవత్సరాల మధ్య హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారు. దేశీయ సంస్థానాల మహాసభ కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఉన్నారు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానం ఆమోదింప బడిన బొంబాయి కాంగ్రెస్ సభలో పాల్గొని షోలాపూర్ నుంచి తిరిగి రాగానే ఆయనను నిజాం ప్రభుత్వం బంధించి1943 డిసెంబరులో విడుదల చేసింది. హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావాలని ఉద్యమాన్ని ప్రారంభించి నందుకు ఆయనను 1948 జనవరిలో బంధించి, అనేక జైళ్ళల్లో ఉంచారు. నిజాం సైన్యం భారత ప్రభుత్వ సైన్యానికి లొంగిపోయిన 1948 సెప్టెంబర్ 17వ తేదీన రామానంద తీర్థ స్వామి నిర్బంధం నుండి విడుదల అయినారు. రామానంద తీర్థ నాందేడ్‌లోని పీపుల్స్ కాలేజి వ్యవస్థాపకుడు. హైదరాబాదు ఖాదీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. హైదరాబాదు హిందీ ప్రచార సంఘానికి అధ్యక్షులు, 1952లో హైదరాబాదు కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగాను పని చేశారు. 1952 నుండి 1962 వరకు లోకసభ సభ్యులుగా ఉన్నాడు. 1953లో హైదరాబాదు నగరంలో ప్రప్రథమంగా జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహా సభకు స్వామీజీ ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా వ్యవహరించారు. హైదరాబాదు సంస్థానాన్ని భాషా ప్రాతిపదికపై విభజించాలని 1953లోనే గట్టిగా కోరిన స్వామీజీ ఎనిమిది తెలంగాణ జిల్లాలను మద్రాసు రాష్ట్రం నుండి విడిపడ్డ ఆంధ్ర ప్రాంతంలో కలిపేసి తెలుగు ప్రజల చిరకాల వాంఛయైన విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటన చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ పౌరుడుగానే హైదరాబాదులో నివాసం ఏర్పరుచు కొన్నారు. 1957 నుండి ఆయన ఉస్మానియా సెనేట్‌లో శాశ్వత సభ్యులుగా కొంతకాలం ఉన్నారు. వినోభాజీ ప్రారంభించిన భూదాన్ ఉద్యమాలకు ఆయన చేయూత నిచ్చారు. స్వామీజి 1972 జనవరి 22 వ తేదీన హైదరా బాదులో నిర్యాణం చెందారు. రామానంద తీర్థ స్మారక తపాళా బిళ్ళను విడుదల చేశారు.

# అర్హులకు పారదర్శకంగా ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుస్తాం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- మంథని మున్సిపల్ కార్యాలయంలో

నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**అగ్నిధార న్యూస్ మంథని :**ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు నూతన పథకాలకు అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసి లబ్ధి చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మున్సిపల్ కార్యాలయంలో నూతన ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వారం పది రోజులలో వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా, మంథని మున్సిపల్ కమిషనర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలి లేదంటే స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 21 :** కొండు బానేష్మంచిర్యాల జిల్లాకార్యదర్శి తెలంగాణరాష్ట్ర రైతు సంఘంభీమిని మండలం, వడాల గ్రామంలో.. జనవరి-21-2025 న, ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే,2023, డిసెంబర్ 9న, రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిందని మూడు విడతలుగా..మొదటి విడత లక్ష రూపాయల వరకు,రెండవ విడత 15 వరకు,మూడవ విడత రెండు లక్షల వరకు,రుణమాఫీ చేస్తా అని ఇంకా పూర్తి గా చేయలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చిన ప్రకారం పూర్తిస్థాయిలో.. రైతులందరికీ ఖాతాలో రెండు లక్షల రూపాయలు వేయాలని,పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని చాలా మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో, రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు,చేస్తున్నారని బ్యాంకులో అప్పు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుంటే స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో..

కామెర విఠల్ రైతు సంఘం మండల అధ్యక్షులు, కొండు సాయికుమార్, నారాయణ. రాజు,లక్ష్మి, నీల,సుమిత్ర, సునీత,విశ్రాంత,సావిత్రి, మధు, ముక్త, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి



### దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్.

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పటేల్.

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలంలోని హుల్గెర గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పటేల్. మండల దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్( సతీష్) సూచించారు అందులో భాగంగా మండలంలోని గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24 వరకు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సభలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాయికోడ్ మండల కేంద్రంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పకడ్బందీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచులు వివిధ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు

# బడ వ్యాపారుల ఆక్రమణలకు అడ్డేది

బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.

**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 21.:** మందమర్రి మార్కెట్లో బడ వ్యాపారులు హవా కొనసాగుతుంది.చిన్నచిన్న షాపులు పెట్టుకుని వ్యాపారం చేద్దామనుకునే వారికి అవకాశం లేకుండా పోయింది.మున్సిపల్ అధికారులు నాళాలు ఖాళీ స్థలాలు మార్కెట్ లో కబ్జా అయితున్నప్పటికీ, చూసి చూడనట్టు పోతున్నారని,బడ వ్యాపారస్తుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ..చిన్న, చిన్న వ్యాపారులపై తమ ప్రతాపాన్ని చూపుతున్నారని, బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ అన్నారు.మందమర్రి టౌన్ ప్లానింగ్ అధికారులుమార్కెట్ వెనకాల గల పేదల ఇళ్లను తొలగించి, సూపర్ మార్కెట్ క్లాత్ స్టోర్ కాలువలు కబ్జాకు గురైన, మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. బడ వ్యాపారులకు రెవిన్యూ మున్సిపల్ అధికారులు చుట్టాల అని చెన్నూర్ నియోజకవర్గ బి.ఎస్.పిఅధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్. ప్రశ్నించారు, కబ్జాకు గురైన కాలువలు, ఆక్రమణకు గురికావడానికి, సిద్ధంగా ఉన్న ఖాళీ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత రెవిన్యూ, మున్సిపల్ అధికారులదే ఉన్నారు.

కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.వెంటనే వారిపై చర్యలు తీసుకోకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు..

# ఓసిపి టూ ఉపరితల గని ని సందర్శించిన ఇ అండ్ ఎం డైరెక్టర్.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ ఏరియా లోని ఓసిపి టూ ఉపరితల గని ని డైరెక్టర్ (ఇ అండ్ ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు సందర్శించారు.ముందు గా సంబంధిత అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించి ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు.నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా యంత్రాల వినియోగంతో పాటు రూపొందించిన ఇతర ప్రణాళికలు, తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గారు మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి,బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని,భద్రత తో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత,రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.వారితో పాటు ఏరియా ఇంజినీర్ వై.విజయ శేఖర బాబు, ఎస్వోటుజిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి.రామారావు,ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, సర్వే అధికారులు తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫోటో పెట్టండి,

సింగరేణి యాజమాన్యానికి, ప్రభుత్వ ,ప్రభుత్వ వేతర, సంస్థలకు విజ్ఞప్తి

బొంకూరి మధు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ)

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** 75 సంవత్సరాల భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో వేడుకల్లో, సింగరేణి యాజమాన్యం ఇతర ప్రభుత్వ ప్రభుత్వ ఇతర సంస్థలు బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను పెట్టవలసిందిగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దపల్లి (గవర్నమెంట్ తెలంగాణ) బొంకూరి మధు సింగరేణి యాజమాన్యానికి ఇతర ప్రభుత్వ ప్రభుత్వ ఇతర సంస్థలకు విజ్ఞప్తి చేశారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి, రాసిన రాజ్యాంగం 1950వ సంవత్సరం 26వ, జనవరి నుండి అమలులోకి వచ్చిందని,, దానికి గుర్తుగానే దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు సింగరేణి యాజమాన్యం అన్ని బొగ్గు గనుల పైన అంబేద్కర్ ఫోటో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ సంస్థల అధికారులు ప్రభుత్వ వారు కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పెట్టాలని విజ్ఞప్తి చేశారు

# స్కూటీ లో మంటలు - తప్పిన ప్రమాదం



**అగ్నిధార న్యూస్ మంథని :**పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో పెట్రోల్ స్కూటీ మోపెడ్ కు మంటలు అంటుకొని పాక్షికంగా దగ్ధం అయింది. 8 ఇంక్లైన్ కాలనీ నుంచి మంథనికి ఇద్దరు వృద్ధ దంపతులు వస్తుండగా స్కూటీ వెనుక భాగంలోస్కూటీ పవర్ కాయలు కాలిపోయి పొగలు వ్యాపించాయి. వారి వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారులు వెంటనే వారిని ఆపి ప్రమాదం నుండి తప్పించారు. స్కూటీ మంటలకు పాక్షికంగా కాలిపోయింది. స్థానిక హెచ్ పి పెట్రోల్ బంకు ఎదురుగా ఈ సంఘటన జరగడంతో వెంటనే అక్కడ ఉన్న ఉద్యోగులు మంటలను ఆర్పీ వేశారు. దారి మధ్యలో జరిగితే పెను ప్రమాదం సంభవించి ఉండేదని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# గ్రామంలోనూతన సహకార సంఘం( పాక్స్ ) ఏర్పాటు చేయాలీ



**అగ్నిధారన్యూస్: ఎండ పల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో పాక్స్ సొసైటీని ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు మంగళవారం రోజున ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.మల్లన్న పేట గ్రామం లో సొసైటీ ని ఏర్పాటు చేయడం వలన చుట్టూ ప్రక్కల గ్రామలైన వెంగలాపూర్,శంకర్ రావు పేట్, ఇస్రాజ్ పల్లి, రాపల్లి, నందిపల్లి,ఇబ్రహీంనగర్, బి.బి.రాజ్ పల్లి గ్రామాలకు కేవలం రెండు కిలోమీటర్ల దూరం ఉండడం వలన ఈ గ్రామాల రైతులకు లబ్ధి చేకూరుతుందని కావున మల్లన్న పేట్ గ్రామంలో నూతన సహకార సంఘం ఏర్పాటు చేయగలరని విప్ లక్ష్మణ్ కుమార్ ను కలిసి విన్నవించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్కెస్ట్రా విభాగంలో.. సింగరేణి కళాకారులుకు ప్రథమ స్థానం



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 21.:** మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, పాల్గొని,ఇటీవల తేది:13.01.2025 % 15.01.2025 కలకత్తాలోని,అస్సాం సోల్ లో జరిగిన కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో.. సింగరేణి లో మొదటి సారి ఆర్కెస్ట్రా విభాగంలో సింగరేణి కళాకారులు ప్రథమ స్థానం సాధించి, బంగారు పతకం కైవసం చేసుకున్న సందర్భంగా.. జి.ఎం జి.దేవేందర్ ,వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,డివైపిఎం ఆసిఫ్,ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఆర్కెస్ట్రా టీం కెప్టెన్ డేవిడ్ సన్, హేమంత్, ప్రభాకర్, సుదర్శన్, రాజేశ్వరరావు, అనిల్, సురేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంబంధిత అధికారులతో స్థానిక జీ.ఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.జనవరి 26 న నిర్వహించే 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు.మొదట జాతీయ జండా ఆవిష్కరణ,సెక్యూరిటీ సిబ్బంది,వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తెలిపారు.వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు.అలాగే ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయ వంతమయ్యేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్వో .టు జి.యం జి.రఘు పతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు,ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, సి.హెచ్.వెంకట రమణ, ఐఈ డీజీయం కె.చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, బి.వి. సత్య నారాయణ, ఐలయ్య, కళ్యాణ్, రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలోని నాగారం, సిద్ధి పల్లె, పెంచికల్ పేట్ గ్రామాల్లో మంగళవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన గ్రామసభలను మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రజాపాలన గ్రామసభల నిర్వహణలో ప్రతి గ్రామంలో పోలీసుల బందోబస్తు పహారా మధ్య నిర్వహించడం జరిగింది. మండలంలోని మూడు గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన గ్రామసభల్లో అధికారులు నాలుగు అంశాలకు సంబంధించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంబంధించిన దరఖాస్తుల జాబితా గ్రామ సభల్లో ప్రజలకు చదివి వినిపించడం జరిగింది. ఇందులో అర్హులైన జాబితాను వెల్లడించకపోవడంపై ఆయా గ్రామాల్లోని ప్రజలు గ్రామ సభల్లో అసహనం వ్యక్తం చేయడంతో పాటు ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. అర్హులైన పేర్లు కూడా ఈ జాబితాలో లేవంటూ ఆయా గ్రామసభల్లో ప్రజలు ప్రశ్నించారు. దరఖాస్తుల జాబితాలో కూడా అరులైన పేర్లను ఎలా చేర్చకుండా నిర్లక్ష్యంగా తొలగించారని ప్రశ్నించారు. దీనిపై అధికారుల నుండి స్పష్టమైన వైఖరి వెల్లడి కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. దరఖాసిదారుల జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తులు చేయాలని అధికారులు కోరారు. కానీ ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లినట్లు ప్రజల వైఖరితో స్పష్టమైంది. ఇప్పటికైనా ప్రభుత్వ అమలు చేస్తున్న నాలుగు ప్రజా సంక్షేమ పథకాల్లో అర్హులైన వారి పేర్లు చేర్చాలని లేనియెడల తీవ్ర ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# ఆర్టీజన్లను కన్వర్షన్ చేయాలి



### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

**అగ్ని ధార న్యూస్,( పెద్దపల్లి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగావిద్యుత్ సంస్థలో ఆర్టీజన్ గా పని చేస్తున్న 19 వేల మందిని రాష్ట్ర ప్రభుత్వం కన్వర్షన్ చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం టివిఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిజన్లో తమ సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు రెండో రోజు ఆయన హాజరై దీక్షలో పాల్గొన్న ఆర్టిజన్ల మెడలో పూలమాలను వేసి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. ఒకే సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు రెండు రకాల సర్వీస్ రూల్స్ పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతకాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తర్వాత ఆర్టీజన్స్ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తామని...చెయ్యకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీజన్లను కన్వర్షన్ చేయడం ద్వారా సంస్థకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండవని. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. సబ్‌స్టేషన్‌లో నలుగురు ఆపరేటర్లను నియమించాలని, ఆర్టిజన్ కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలన్నారు. లేనియెడల ప్రజాసంఘాలను కలుపుకొని వారి సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ దీక్షా కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికులు టీవీ ఏసి జేఏసీ జిల్లా చైర్మన్ కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్టరాజు, కో–చైర్మన్ దుర్గం విశ్వనాథ్, ఫైనాన్స్ సెక్రటరీ దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లన్న, సందీప్, రవికుమార్ , అవుల మహేష్, ఓడ్డేపల్లి సురేష్ , జ్యోతి, ప్రణయ్, తిరుపతి, క్రిష్ణ, శ్రీనివాస్, ఈ వేణు గోపాల్, కే.రమేష్, సదానందం, ఆంజాద్, సంజీవ్, శరత్, శ్రీకాంత్, హనుమండ్లు తదితరులు పాల్గొన్నారు ట్రాన్స్కో, ఎస్పీడీసీఎల్, సంస్థల నుండి సుమారు 200 మంది ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన లో అప్లికేషన్ స్వీకరించిన కార్పోరేటర్, ఆర్ఐ



**అగ్నిధారన్యూస్ 8 ఇంక్లైన్ కాలనీ/గోదావరిఖని** 16వ డివిజన్లో ప్రజా పాలన గ్రామసభ కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఆంజనేయులు వార్డ్ ఆఫీసర్ అంజలి వివిధ అధికారులు రజిత ప్రభాకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని లబ్ధిదారుల నుండి వినతి పత్రాలను స్వీకరించారు కార్పొరేటర్ మాట్లాడుతూ అని వారి యొక్క కారణాలవల్ల ఈరోజు గ్రామసభలో అప్లికేషన్స్ అందజేయలేకపోతే మున్సిపల్ ఆఫీస్ కౌంటర్లో ఇవ్వాలని, ఇల్లులేని వారికి ఇందిరమ్మ గృహ వచ్చే విధంగా సహకారం అందిస్తానని ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కొనసాగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ రేషన్ కార్డ్ లేనటువంటి వారందరూ కూడా అప్లై చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో పాల్గొన్న కలెక్టర్......



**అగ్నిధార న్యూస్, మేడిపల్లి మండలం, జనవరి 21:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం జరిగిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ పథకాలు నిరంతరం జరిగే ప్రక్రియగా తెలిపారు. ప్రస్తుతం జాబితాలో పేరు లేని వారు నిరాశ చెందవద్దని, అర్హులైన పేదవారు గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతినిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తాసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, ఆర్ ఐమండల ప్రత్యేక అధికారి గ్రామ ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు

### తహసిల్దార్ ఇబ్రహీం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో ప్రజాపాలన సం దర్భంగా గ్రామసభలు నిర్వహిం చడం జరిగింది. ప్రజా పాలనలో గ్రామసభలను ఉద్దేశించి కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరా ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని గ్రామాలలో గ్రామసభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయాలని తహసిల్దార్ ఇబ్రహీం కోరారు. ఈ కార్యక్రమంలో , దారమోని గణేష్, ఏఈఓ, గ్రామ కార్యదర్శి, వివిధ విభాగాల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,కాసు శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన పులిజాల కిష్టమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి,దృష్టి కి తీసుకు వెళ్ళడం జరిగింది.వెంటనే స్పందించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అనంతరం తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి , 4000 రూపాయలు, మరియు కడ మొని శ్రీశైలం 3,000 రూపాయలు కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో, దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, పద్మ పాండు, రాజమోని శ్రీను, పులిజాల వెంకటయ్య, జినుకుంట్ల నవీన్, కడమోని లింగం, పులిజాల కుమార్, రాజమోని శంకర్ ,తుమ్మల రామస్వామి, తుమ్మల శ్రీను, మరియు కుటుంబ సభ్యులు పులిజాల అంజయ్య, పులిజాల కృష్ణయ్య, పులిజాల మహేష్, పులిజాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి కి చదువుకు ఆర్థిక సహాయం అందజేత



### ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన శైలజ అనే అమ్మాయి బి ఎన్ రెడ్డి కృష్ణవేణి కాలేజీ ఎంపీసీ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న అమ్మాయి ఆర్థిక సమస్యల తో చదువు కి ఆటంకం కలగకుండా మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ యువ నాయకుడు మల్లేష్ ద్వారా తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి సమస్యను తీసుకపోవడం వల్ల వారు వెంటనే స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శైలజ చదువు దూరం కాకూడదని చదువుకోవాలని అమ్మాయికి 25000 రూపాయల కాలేజ్ జమాన్యానికి తన ఆఫీసులో వెంకటేష్ గారి స్నేహితుడైన ఆంజనేయులు గౌడ్ ద్వారా అమ్మాయి చేతులకు చెక్కు అందించారు .ఈ కార్యక్రమంలో, మల్లేష్, సంపత్, భాస్కర్, కొర్ర కృష్ణ, బుచ్చిబాబు ,పవన్, పాల్గొన్నారు.

# మురికి కాలువలో పడి గోమాత మృతి



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలో రోజురోజుకు గోమాత ల పరిస్థితి చాలా దారుణంగా మారుతుంది. ఏదో కారణం చేత పట్టణంలో ఎక్కడో ఒకచోట రోజుకు ఒక గోమాత మరణ వార్త వినపడుతూనే ఉంటుంది. మంగళవారం రోజున పట్టణంలోని మురికి కాలువ లో పడి గోమాత ప్రాణాలు కోల్పోయింది. గోవులు మంచిగా ఉన్న వాటిని సాయంత్రం కాగానే యజమానులు తీసుకుపోయి పాలు పిండుకొని నడిరోడ్ల మీద వదిలిపెట్టి మరణించిన తర్వాత మాది కాదు అని చేతులు దులుపుకుంటున్నారు.గోమాత కనకనే దానిపై ప్రేమ కనికరం లేక కసాయితనాన్ని చూపించకుండా ఇకనైనా గోవుల యజమానులు మేలుకొని గోమాతలను తక్షణమే సురక్షితమైన ప్రదేశాలకు చేర్చి వాటి బాగోగులు చూసుకోవాలని , పట్టణంలోని ప్రధాన రహదారులపై గోవులను వదిలి పెట్టకుండా మున్సిపల్ ప్రజా ప్రతినిధులు , అధికారులు గోవుల యజమానులపై కటిన చర్యలు తీసుకోవాలని శ్రీ గౌతమేశ్వర గోశాల గోసంరక్షణ పీఠం మంత్రపురి వారు కోరుతున్నారు.

# గ్రామ సభల ద్వారా అర్హులకు పథకాలు

### తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా ఉదయం 9:00 గంటలకు తలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాలలో గ్రామసభ లు నిర్వహించడం జరుగుతుంది అని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ గ్రామ సభలలో మండల స్పెషల్ ఆఫీసర్స్, సింగల్ విండో చైర్మన్ ,మండల పార్టీ అధ్యక్షుడు , పాల్గొంటారు అని తెలిపారు. వివిధ గ్రామాలలో గ్రామసభ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు గురువారం గ్రామ సభ జరిగే గ్రామాలలో, హార్య నాయక్ తండ, రాంపూర్ , మెదక్ పల్లి ,మాదాయ పల్లి, చౌదర్ పల్లి, వెంకటాపూర్ ,చెన్నారం, వీరన్నపల్లి, జంగారెడ్డిపల్లి ,తుమ్మలకుంట తండా, వెంకటాపూర్, తండా ,బలుసులపల్లి తండా, గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఆ గ్రామాల పెద్దలు మాజీ ప్రజాప్రతినిధులు మాజీ తాజా సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డ్ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా సమాఖ్య నాయకులు ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి ప్రకటన కోరారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కృషి చేయాలి



### శాసన సభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనివారు ఉంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తులను పరిశీలించి అర్హులకే పథకాలు అందించేటట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు, గత పాలకుల నిర్లక్ష్యం వలన సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి, డైరెక్టర్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, ఎంపీడీవో వెంకట్ రాములు, కార్యదర్శి రమేష్, వ్యవసాయ శాఖ ఏఈఓ ప్రసన్న, మరియు మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

### అవకాశం ఉంటే వెల్జల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తా

### శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనివారు ఉంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తులను పరిశీలించి అర్హులకే పథకాలు అందించేటట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ప్రాంత రైతాంగానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరును అందించి రైతన్నల కాళ్లు కడుగుతామని తెలిపారు. అదేవిధంగా వెల్జాల్ సహదేవి సముద్రాన్ని కృష్ణానది జలాలతో నింపుతామని అన్నారు వెల్జాల గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన నూతన మండల ఏర్పాటుకు సహకరిస్తానని కనీసం 5ఎంపిటిసిల స్థానాల నుంచి గ్రామసభ తీర్మానాలు తెచ్చినట్లయితే మండల ఏర్పాటు కొరకు కృషి చేస్తానని,అదేవిధంగా వెల్జాల్ కేంద్రంలో రైతు సహకార సంఘం (పిఎసిఎస్) ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు .అలాగే వెల్జాల గ్రామంలో(పి హెచ్ సి) ప్రాథమిక హెల్త్ సెంటర్ 10 పడకల ఆసుపత్రిని నిర్మించడానికి కృషి





చేస్తానని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వలన వెల్జాల్ గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని,ఈ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ గూడూర్ భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,ఎంపీడీవో శ్రీకాంత్, ఎమ్మార్వో నాగార్జున, ఏపీఓ కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చర్ల వెంకట్ రెడ్డి, ఆజీమ్, శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ జెడ్పి కో ఆప్షన్ ముజి బుర్ రహ్మాన్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ మూర్తి, నాయకులు నర్సిరెడ్డి ,అంజయ్య గౌడ్, అశోక్ బాబు, యాదగిర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, నరసింహులు, దశరథం ఎంఎ అజీజ్, పబ్బతి వెంకటయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ప్రదీప్ రెడ్డి, అబ్బాస్, లక్ష్మణ్ , రాజు, పులిజాల విష్ణు, తుపాకుల పవన్, ఎండి రహమత్, గ్రామపంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు..

## జాబితాల్లో పేర్లు లేని వారి నుండి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్ :** అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ఎమ్మెల్యేముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ..ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ1 వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవినీతికిఅనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యేఅధికారులను ఆదేశించారు. గొల్లపల్లి గ్రామంలో ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్లను నిర్మిస్తున్నామని, గ్రామానికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దానాయక దామోదర్ రావు , చిలుక సతీష్, జాని, శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# సాచురేషన్ పద్ధతిలో పథకాలు అమలు





## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

## జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి.

## గ్రామ సభలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి:** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులకు సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 4 నూతన కార్యాక్రమాల అమలుపై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన లబ్దిదారులకు సాచురేషన్ పద్ధతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు, సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని అన్నారు. చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నా, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న 151, ఇండ్ల స్థలం లేని 13 మాది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు , గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేశామని, అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గతంలో వడ్ల అమ్ముకునే సమయంలో రైస్ మిల్లర్ల వద్ద కటింగ్ సమస్యలు ఉండేవని, మన ప్రభుత్వంలో ఎక్కడ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసి 48 గంటలలో రైతుల ఖాతాలో నిధులు జమ చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేశామని అన్నారు. గతంలో పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని మోసం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడత లలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఆత్మీయ, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు

## కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట :** అర్హత ఉన్నవారందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ కొండపాక మండలం దర్గా గ్రామంలో మరియు చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో పాల్గొన్నారు. గ్రామ సభల సందర్భంగా ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మంగళవారం నుండి 24 వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితా ను గ్రామసభలలో సభ్యులకు వినిపించి అనర్హులు మరియు అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఈజీ ఎస్ లో కూలీలుగా పనిచేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇవ్వడం జరుగుతుందని. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ యోగ్యం కానీ రాళ్లు రప్పలు ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల కింద పైన భూమి, రహదారులు, వెంచర్లు తదితర భూములకు రైతు భరోసా ఇవ్వడం కుదరదని తెలిపారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి మరియు కార్డులో మార్పులు చేర్పుల కోసం ప్రజా పాలన కార్యక్రమం మరియు సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆ జాబితాలో అభ్యంతరాలు మరియు అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ..వార్డు సభల సమావేశానికి రానివారు మండల కేంద్రాల్లో మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇల్లు లేని వారిలో సొంత ఇంటి జాగా ఉండి కొంత మంది సొంత ఇంటి జాగా లేని వారు మరియు నివాసానికి యోగ్యం కానీ ఇండ్లలో ఉంటున్న వారు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి లిస్టు తయారు చేయడం జరిగిందని ఆ లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మొత్తానికి ఇల్లు లేని వారు, పూరి

# నిరంతర ప్రక్రియ





## పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**అగ్నిధారన్యూస్ ( పెద్దపల్లిటౌన్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాభివృద్ధి సంక్షేమ పథకాలు,ఈనెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీ పంపిణీ కార్యక్రమం ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్నందున అందులో భాగంగా పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో 1,7,13,19,25,31,2,8,14,20,26 32 వార్డులో సభలు నిర్వహించడాం జరిగింది ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు పకడ్బందీగా నిర్వహించడాం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి వార్డుకి ఒక్క స్పెషల్ ఆఫీసర్, వార్డు ఆఫీసర్, వార్డు కౌన్సిలర్,వార్డు ప్రజల సమక్షంలో వార్డు సభ నిర్వహించుకుని సభలో ప్రజావాదంతో ఆఫీసర్ కి నివేదించడం జరుగుతుందని అనంతరం జనవరి 26వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న పేర్లు ప్రకటించిన జాబితాలో లేనట్లయితే ఆందోళన చెందవాల్సిన అవసరం లేదు అని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్లో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

**వనపర్తి :** సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తెలిపారు. జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా మంగళవారం మొదటి రోజు కొత్తకోట మండలంలోని కానాయిపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభకు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సభను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టి ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేష్, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వీసా మోసం చేసిన కేసులో గల్ఫ్ ఏజెంట్‌కు


## 3 ఏళ్ల జైలు తోపాటు 1 వెయ్యి జరిమాన

**జగిత్యాల :** గల్ఫ్‌కు పంపిస్తానని డబ్బులు తీసుకొని నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమాన విధిస్తూ జడ్జి పావని జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు వెల్లడించింది.మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాగోజిపేట గ్రామానికి చెందిన రాపల్లి నాగేష్ కు నిజామాబాద్ జిల్లా, పిప్పరి మండలం, భీమ్ గల్ గ్రామానికి చెందిన ఎగోలము మనోజ్ కుమార్ తో దుబాయ్ లో పరిచయం ఏర్పడింది. మనోజ్ తన దగ్గర దుబాయి దేశానికి చెందిన అలికో కంపెనీకి చెందిన వీసాలు ఉన్నాయ నమ్మించి రాపిల్లి నాగేష్ తోపాటు అదే గ్రామానికి చెందిన మరో ఆరుగురు దగ్గర ఒక్కొక్కరి దగ్గర 40,000 రూపాయల చొప్పున మొత్తం 2,40,000 రూపాయలు తీసుకొని నకిలీ వీసాలు ఇచ్చాడు.. తమకు ఇచ్చిన వీసాలు నకిలీవని గమనించిన రాపల్లి నాగేష్ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడు ఎగోలము మనోజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు కేసు విచారణలో భాగంగా జడ్జి పావని జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, కోరుట్ల సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు మనోజ్ కుమార్ కు 3 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ కేసులో ఏపీపీ గా ప్రణయ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎస్సైలు శ్యామ్ రాజ్,వి.వెంకటేశ్వర్ రావు,సీఎంఎస్


బుధవారం 22 జనవరి 2025
అగ్నిధార

# సన్నీడియోల్-గోపీచంద్ మూవీ కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు !

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్–లక్ష్మణ్, నాగవెంకటే, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.




## ఏసుబాయిగా రష్మిక మందన్నా..





పుష్ప ఫ్రాంచైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు.
ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

## ఆ రెండు క్షణాలకే భయపడతాను..

మాధవన్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా ఆయన నటించిన 'హిసాబ్ బరాబర్' (జీ5 వేదికగా విడుదల సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. తను నటించిన సినిమా రిలీజ్ అవుతుందంటే ఇప్పటికీ ఎంతో భయపడతానని అన్నారు. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు. ఇదే వేదికపై ఓటీటీల (%ూు వీశీజఱవం%) గురించి మాట్లాడారు."ఒక్కోసారి కథ ఆధారంగా నిడివి ఎక్కువ ఉన్న కంటెంట్ చేయాల్సి వస్తుంది. వాటిని థియేటర్‌లో విడుదల చేయలేం. ఇప్పటివరకు ఓటీటీలో వచ్చిన నా ప్రాజెక్ట్‌లన్నీ మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి. కొని సిరీస్‌లు అయితే ఎనిమిది ఎపిసోడ్‌లు కూడా ఉన్నాయి. అలాంటి కథను తగ్గించి థియేటర్‌లో విడుదల చేయలేం కదా.. ఇప్పుడు 'హిసాబ్ బరాబర్' (%ఎఱయిఖుఎ ధ్ఖుతీఖుఝతీ%) కూడా అలాంటి కథే. అందుకే ఓటీటీలో విడుదల చేస్తున్నాం" అని అన్నారు. మాధవన్ హీరోగా అశ్వినీధీర్ తెరకెక్కించిన చిత్రం 'హిసాబ్ బరాబర్'. ఇందులో ఆయన నిజాయితీ గల టికెట్ కలెక్టర్ పాత్రలో నటించారు. ఈ నెల 24 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది.





## నాగ చైతన్య నెక్ట్స్ సినిమా.. విలన్ ఫిక్స్

నాగచైతన్య 'తండేల్' సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఫిబ్రవరి 7న విడుదల కానుంది. ఆ తరవాత కార్తీక్ దండు సినిమా మొదలు కానుంది. 'విరూపాక్ష'తో అందరి దృష్టినీ తన వైపు తిప్పుకొన్నారు కార్తీక్ ఇప్పుడు నాగచైతన్య కోసం ఓ థ్రిల్లర్ కథ సిద్ధం చేసుకొన్నారు. ఆర్టిస్ట్‌లు, టెక్నికల్ టీమ్ సెలక్షన్‌లో చిత్రం బృందం బిజీగా ఉంది. కథానాయికగా చాలా పేర్లు వినిపిస్తున్నాయి. పూజా హెగ్డే, శ్రీ లీల , మీనాక్షి చౌదరి ఇలా చాలా పేర్లే వినిపిస్తున్నాయి. మీనాక్షి లేదంటే.. శ్రీలీల ఖరారు కావొచ్చని తెలుస్తోంది. అలాగే టైటిల్ విషయంలోనూ చర్చ జరుగుతోంది. 'వృష కర్మ' అనే పేరు పరిశీలిస్తున్నట్లు సమాచారం. తాజాగా విలన్ కూడా ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఈసారి చైతూ కోసం బాలీవుడ్ విలన్ ని రంగంలోకి దింపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పర్ష్ శ్రీవాత్సవ ఇప్పుడు చైతూతో ఢీకొట్టతున్నాడు. 'బాలికా వధూ" సీరియల్‌తో బాలీవుడ్ దృష్టిని ఆకట్టుకొన్నాడు శ్రీవాత్సవ. ఆ తరవాత 'లా పతా లేడీస్'తో ప్రేక్షకులకి' మరింత దగ్గరయ్యాడు. తనకు దక్షిణాదిన ఇదే తొలి సినిమా. త్వరలోనే లుక్ టెస్ట్ కూడా జరగబోతోంది. విలన్ పాత్ర రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా ఉండబోతోందని తెలుస్తోంది. దాదాపు రూ.100 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు ఇన్ సైడ్ వర్గాల టాక్. త్వరలో పూర్తి వివరాలు బయటకు వస్తాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com